# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 3, సంచిక 5 | ఏప్రిల్, 2023 | పుటలు 24


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6-7 | బహిరంగ వేదిక |
| 8-9 | ఆలంబన క్షేత్రం |
| 10 | తెలంగాణ |
| 11-12 | ఆంధ్ర ప్రదేశ్ |
| 13 | ఛత్తీస్గఢ్ |
| 14-15 | ఇతర రాష్ట్రాలు |
| 16 | ఏ ఐ పి ఎస్ కే ఏ |
| 16 | సౌందర్యమస్తు |
| 16 | వ్యవస్థాపక సీమ |
| 17 | కలం స్నేహితులు |
| 18 | వివాహ వేదిక |
| 19 | ప్రతిభాస్థలి |
| 20 | ఆరోగ్యమస్తు |
| 21 | భూగ్రహాన్ని కాపాడుదాం |
| 22 | భువన కరణం |
| 23 | మన సంపదలు |
| 24 | ఐక్యవేదిక పేజీ |


## నెక్స్ట్ జనరేషన్ వచ్చేసింది!

మన సమాజ కార్యక్రమాలలో చురుగ్గా ఉండేవారు వృద్ధులు, రిటైర్ మెంట్ లో ఉన్నవారు, లేదా రిటైర్ మెంట్ దగ్గరలో ఉన్నవారుమాత్రమే అనే అభిప్రాయం మన సమాజంలో ఉంది.

ఇది ఒక అపోహ. తర్వాతి తరం తారల్లో కొందరిని, నిండా 50 ఏళ్ళు నిండని కొందరు, అంట కన్నా చాలా చిన్న వయసున్న మరికొందరి గురుంచి మాట్లాడుకుందాం.



మొదటిగా, మా **నరేష్ పట్నాయక్**, శిష్టకరణం ఇక్యవేదిక ప్రధాన సూత్రధారి, అనేక సమాజ కార్యకలాపాలలో తెరవెనుక వ్యక్తి.గా అతను ఇప్పుడు అందరికి సుపరిచితుడు.



తరువాత **మనాపురం సురేష్ కుమార్, వీణం వీరబాబు** లు భావి తరానికి అక్షరాలా ప్రాతినిధ్యం వహించే ఒక సంఘం, 'శిష్టకరణం యువత' కి నాయకత్వం వహిస్తున్నారు. వారు మన పెద్దల దృష్టిలో బంగారుకొండలు కాదు కానీ, కమ్యూనిటీ సెన్సస్, 'ఎగ్జామ్ కిట్స్', 'ప్రాజెక్ట్ ఫండింగ్' వంటి వివిధ సేవా కార్యక్రమాల్లో వారి కృషిని విస్మరించలేం.



ఇతరులకు సహాయపడడం గురుంచి మాట్లాడితే, అతి చిన్న వయసులోనే సమాజం కోసం తన వంతు కృషి చేస్తున్న **అవిలాల శ్రీధర్** కంటే ఎవరున్నారు? అలాగే మన సంఘంలో నిరుపేదలకు, సహాయం ఆర్ధించేవాళ్లకు, **పక్కి ఉమామహేశ్వర్ రావు, సంజుక్త ప్రసాద్, త్యాడ ప్రసాద్, రవీందర్ పక్కి, ఢిల్లీ శంకర్ పట్నాయక్** వంటి వారు ఎనలేని సేవ చేస్తున్నారు.





ఇకపోతే, ఏపీ శిష్టకరణం కార్పొరేషన్ కు ఎవరు నేతృత్వం వహిస్తున్నారు? మన యంగ్ అండ్ డైనమిక్ **అనూష పట్నాయక్**!

పైన ఇచ్చిన పేర్లు చాలా మందికి తెలిసినవారు, అయితే తగిన గుర్తింపు లభించని అనేక మంది "యువత"ను మనం చూస్తున్నాం. మన సామాజికవర్గానికి చెందిన వారిని తన వ్యాపార సంస్థల్లో నియమించుకోవాలని చూస్తున్న **కిరణ్ శ్రీనివాస్**, వృత్తిపరంగా ఎవరికైనా సహాయం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండే **డబ్బీరు సురేష్**, అలాగే **సందీప్ కొట్టాకి, శ్రవణ్ రాయగడ** కూడా. ఇక యువ శిష్టకరణాలకు వారి వృత్తిలో సాయం చేయడమే జీవిత ధ్యేయంగా పెట్టుకున్న **గౌరీప్రసాద్** ను ఎవరు మరచిపోగలరు?





ఎక్కడో ఎందుకు? శిష్టకరణం లేఖ అనూహ్య విజయానికి కారణం **రవి కరకవలస, వందన ఆదివిష్ణు, చంద్రమౌళి, ఆర్తి పట్నాయక్** వంటి నెక్స్ట్ జనరేషన్ ఔత్సాహిక యువతే.



చివరగా, ఎవ్వరికీ తక్కువ కాని, టీనేజ్ నుండి వచ్చి చాలా కాలం అవని కొంతమంది ఉన్నారు. చిన్నవాళ్లు అయినప్పటికీ సమాజ ప్రయోజనం కోసం వారు చేసిన కృషిని అద్భుతమైనదిగా మాత్రమే వర్ణించవచ్చు! ఇంటర్నెట్ ద్వయం ఐన **భరత్ వికాస్, యజ్ఞ వివేక్**, అసాధారణ ప్రతిభ కలిగిన **శశాంక్ పట్నాయక్, దశమంతరావు శిల్ప** లాంటి వారు.

ఇక్కడ స్థలాభావం లేకపోవడం వల్ల గానీ, వివిధ ఆంధ్ర, తెలంగాణ, ప్రవాసాంధ్ర సంఘాల నుంచి, సులభంగా మరో డజను మంది 50 దాటని యువ తారల గురుంచి చెపొచ్చు.

కాబట్టి, పెద్దలారా, ఆలకించండి, భవిష్యత్తు తలుపులు తట్టుతోంది!

*- నరహరినాథ్ శేఖరమంత్రి*
*స్థాపక ప్రచురణకర్త, శిష్టకరణం లేఖ*
*సభ్యులు, శిష్టకరణం ఐక్యవేదిక*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

SISTAKARANAM IKYAVEDIKA శిష్టకరణం ఐక్యవేదిక

www.skiv.online

# కీర్తి కిరీటాలు

## స్కూల్ వార్షికోత్సవ ముఖ్య అతిధి



17-3-2023 నాడు విశాఖపట్నం లోగల మన శిష్టకరణాల విద్యావేత్త శ్రీమతి కంఠిమహంతి వరలక్ష్మి గారు కరెస్పాండెంటు మరియు డైరెక్టరుగా ఉన్న ప్రముఖ విద్యాసంస్థ యస్ యస్ ఐ యూపీ స్కూలు (SSI U.P School) వార్షికోత్సవం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన శిష్టకరణ ప్రముఖ సంఘసేవకురాలు శ్రీమతి కప్పిలి కీర్తిపట్నాయక్ హాజరయి చక్కని సందేశాన్నిచ్చే ఉపన్యాసమిచ్చారు. తదుపరి స్కూలు లో ప్రతిభచూపిన మొదటిమూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థినీవిద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 లో డెలిగేట్

రెండురోజులు విశాఖపట్నం ఆంధ్రాయూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి గ్రౌండ్స్ లో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 లో డెలిగేట్ గా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంఘం ప్రధానకార్యదర్శి, బి ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు అయిన ప్రొఫెసరు డా. బుడుమూరు రాజేష్. వీరు డెలిగేట్ గా పాల్గొని గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ అమర్నాధ్, శ్రీమతి రోజ మరియు శ్రీ వేణుగోపాల్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



## నటుడు, రచయిత బాసంగి సురేష్ ను ప్రశంసించిన దర్శకులు రేలంగి నరసింహారావు









పంట పండించడానికి ఏ మందు అవసరం లేదు, మట్టే మందు అని నమ్మి రైతన్నకు మార్గదర్శిగా మారిన పద్మశ్రీ చింతల వెంకటరెడ్డి గారి ప్రేరణతో తీసిన 'మట్టి మనిషి' లఘు చిత్రం జనరంజకంగా ఉందని, ఈ చిత్రంలో నటించిన బాసంగి సురేష్, సునీత తమ పాత్రలకు జీవం పోసారని ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు ప్రశంసించారు. రవీంద్రభారతి లో జరిగిన బాసంగి సురేష్ కవితా సంపుటి 'కవితా చిత్రమ్' పరిచయం, మట్టిమనిషి చిత్ర సమీక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథి గా శ్రీ రేలంగి నరసింహారావుగారు పాల్గొన్నారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో బాసంగి సురేష్ తో పాటు శిష్టకరణ ప్రముఖులు ఎన్ టీవీ తెలుగు అధిపతి శ్రీయ ప్రభాకర్ పట్నాయక్, 'పద్మశ్రీ' చిత్ర దర్శకులు శ్రీ ఎస్ ఎస్ పట్నాయక్, అడ్వొకేట్ కోడూరు ఉమామహేశ్వర రావు మరియు శ్రీ దీప్తిమహంతి గణేష్ కుమార్ పాల్గొన్నారు. శ్రీ బాసంగి శ్రీధర్, శ్రీమతి రంజిత దంపతుల కుమార్తె బేబీ కృతిశ్రీ కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహూతుల ప్రశంసలనందుకుంది.

## కర్ణాటక కరుణిక సంఘ సత్కారం



50 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంలో స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా కర్ణాటక కరుణిక సంఘ వారు బెంగుళూరు నందు కరుణీక సంఘం యొక్క సొంత భవనము నందు ఏర్పాటుచేసిన ఉత్సవాలకు అతిథులుగా కరణం యూత్ నాయకులు అవిలాల శ్రీధర్, కరణం నిరంజన్ బాబు, కరణం ఏడుకొండలు పాల్గొన్నారు. కర్ణాటక కరుణీక సంఘ ప్రెసిడెంట్, కార్యదర్శి, మరియు కార్యనిర్వాహక సభ్యుల చేతుల మీదుగా ఘన సన్మానం అందుకున్న కరణం యువతరం. కర్ణాటక సాంప్రదాయంతో సన్మానం చేసిన కర్ణాటక కరుణీక సంఘం

## "శరత్కవి" కి "సాహితీ ప్రజ్ఞ" బిరుదు ప్రదానం



శ్రీగౌతమేశ్వర సాహితీ సేవా సంస్థ, మంథని, తెలంగాణ వారు నిర్వహించిన 3 వ వార్షికోత్సవంలో, మన శిష్టకరణ ప్రముఖ కవి , సాహితీ సేవలో ఎన్నో సంవత్సరాలుగా తరిస్తూ మరెన్నో సాహితీ పీఠాల కవితాగోష్ఠులలో పోటీలలో పాల్గొంటూ విజేతగా గెలుపొంది అనేక సత్కారాలు బిరుదులు పొందిన శ్రీ డబ్బీరు వెంకట రమణమూర్తి ("శరత్కవి"గా సుప్రసిద్ధులు) గారిని ఘనంగా దుశ్శాలువతో సన్మానించారు. సాహితీ రంగంలో చేసిన విశిష్ట సేవలు గుర్తించి వారికి "సాహితీ ప్రజ్ఞ" బిరుదుతో పాటు జాతీయ స్థాయి ప్రతిభా పురస్కార ప్రదానం ప్రముఖ కవి శ్రీ వైరాగ్యం ప్రభాకర్ గారి చేతులమీదుగా జరిగింది. ఉగాది పురస్కారాలలో భాగంగా విశాఖకు (ప్రస్తుతం హైదరాబాదు వాస్తవ్యులు) చెందిన శ్రీ శరత్కవి గారికి ఉగాది "నందీశ్వర అవార్డు" ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో "కవిత్వం అమరం" అంశంపై చక్కని కవితను వినిపించి ఆహూతులను అలరించారు. అందుకు కళాసంస్థవారు పురస్కార పత్రంతో పాటు పంచలోహ కడియం తొడిగి సత్కరించారు.

## సీనియర్ మెంబర్స్ అసోసియేషన్ చైర్మన్ ఎన్నిక



శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు జేసిఐ సంస్థవారి సీనియర్ మెంబర్స్ అసోసియేషన్ (SMA), శ్రీకాకుళం నకు ఛైర్మన్ గా ఎంపికచేయగా, పదవీ బాధ్యతలు స్వీకరించారు. సేవాతత్పరులయిన వీరు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకుంటున్నాము. వీరికి అభినందనలు.

# కీర్తి కిరీటాలు

## డా. భీమా రావు గారి 55వ మరియు 56వ సన్మానాలు

డా. రఘుపాత్రుని భీమారావు తన 55వ మరియు 56వ సత్కారాలను మార్చి – 2023లో సగర్వంగా ప్రకటించారు.

**55వ - JNTU - గురుజాడ, విజయనగరం,**



రిజిస్ట్రార్, స్టాఫ్ మరియు మెటలర్జీ విద్యార్థులు తమ గ్లోబల్ కాన్ఫరెన్స్ యొక్క వెల్డిక్టరీ ఫంక్షన్‌లో సత్కరించారు.

**56వ - IEI - విశాఖపట్నం** శ్రీ పక్కి గణేష్ కుమార్, IEI విశాఖపట్నం స్థానిక కేంద్రంలో 4 మార్చి 2023న ప్రపంచ



ఇంజినీరింగ్ దినోత్సవం సందర్భంగా ప్రేక్షకుల సమక్షంలో సత్కరించారు.

## బి.ఎ.ఐ .ప్రధాన కార్యదర్శి గా ఎంపిక

బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, అమరావతి సెంటర్ నకు ప్రధాన కార్యదర్శిగా ఎంపికకాబడి 15-3-2023 నాడు విజయవాడ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన కృష్ణాజిల్లా శిష్టకరణంసంఘం ప్రధానకార్యదర్శి, సీనియర్ బిజేపి నాయకులు, సేవా







తత్పరులు, ప్రముఖ వ్యాపారవేత్త మరియు బిల్డర్ అయిన శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్. అభినందనలు.

## ఉగాది పురస్కారం

చెన్నైమహానగరంలో తెలుగువెలుగుసంక్షేమసంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన శోభకృత్ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవంలో గౌరవ పురస్కారాన్ని అందుకున్న పార్వతీపురానికి చెందిన మన శిష్టకరణ ప్రముఖ బాలసాహితీవేత్త శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు ...వీరికి అభినందనలు

## మిస్ గ్లోబల్ ఆసియా పసిఫిక్




భువనేశ్వర్‌కు చెందిన శ్రీమతి రేవతి మొహంతి 2023 ఫిబ్రవరి 21 నుండి 25 వరకు మలేషియాలోని కౌలాలంపూర్ మరియు మెలకాలో జరిగిన మిస్ గ్లోబల్ ఆసియా పసిఫిక్ 2023 టైటిల్‌ను కైవసం చేసుకుంది. 2021లో తిరిగి టియారా మిస్ ఇండియా ఎన్విరాన్‌మెంట్ అంబాసిడర్‌గా గెలుపొందిన తర్వాత ఆమె జాతీయ డైరెక్టర్ ఆమెను ఎంపిక చేశారు. 8 దేశాల నుంచి 18 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఇందులో మూడు విభాగాలు ఉన్నాయి: మిస్ గ్లోబల్ ఏషియన్, మిసెస్ గ్లోబల్ ఏషియన్ మరియు మిసెస్ పెటిట్ గ్లోబల్ ఏషియన్.



శ్రీమతి రేవతి మొహంతి శ్రీ రాజేంద్ర ప్రసాద్ మొహంతి మరియు సుప్రియా పట్నాయక్‌ల గర్వించదగిన కుమార్తె. ఆమె KIIT స్కూల్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ నుండి 6వ సెమిస్టర్ (3వ సంవత్సరం) విద్యార్థి.

ఈ అద్భుతమైన విజయానికి గుర్తుగా మా సంఘం అమ్మాయి కవాతు చేసిందని 'లేఖ' గర్వంగా పంచుకుంటుంది.

*- మరిన్ని వివరాలు పేజీ 22 - భువన కరణం లో*

## మానవ హక్కుల రాష్ట్ర కార్యదర్శి కి సన్మానం



హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మంత్రి శ్యాంప్రసాద్‌ని ఘనంగా సోమవారంసన్మానించారు. శ్రీకాకుళం లోని ది న్యూ ఫెండ్స్ ఆఫ్‌దిఎర్త్ కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో సన్మానం చేశారు. సన్మాన గ్రహీత శ్రీ మంత్రి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ బలహీన వర్గాలు, మహిళల పట్ల సమాజంలో భౌతిక దాడులు జరిగితే వారి పక్షాన హ్యూమన్ రైట్స్ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. మహాత్మాగాంధీ, జ్యోతిరావుపూలే అంబేద్కర్ కలలగన్న నవభారత నిర్మాణానికి కృషి చేయాలని ఫ్రెండ్స్ ఆఫ్ ది ఇయర్ వ్యవస్థాపక కార్యదర్శి, సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివిసపట్నాయక్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీలాబాయి పట్నాయక్, పోలుమహంతి ఉమామహేశ్వర, హ్యూమన రైట్ నాయకులు సర్వశ్రీ డబ్బీరు శ్రీనివా నరావు, దళశమంతరావు, సత్యారావు, డి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురంలో షార్ట్ ఫిలిం షూటింగ్



పార్వతీపురంలో ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో షార్ట్ ఫిలిం షూటింగ్ జరిగింది. ఈ షార్ట్ ఫిలింకు జబర్దస్త్ మురళి దర్శకత్వం వహించగా, ఒక ఆసుపత్రి సన్నివేశంలో పట్టణానికి చెందిన చి బెలగం అంకిత ప్రియదర్శిని నటించింది. ఈమె శ్రీ బెలగాం చంద్రశేఖర్ వారి పుత్రిక. షార్ట్ ఫిలిం షూటింగ్ చూడడానికి స్థానికులు వచ్చారు.

## 2023 సంవత్సరపు ఉత్తమ డిజిటల్ పరివర్తన నాయకుడు







ఇటీవల జరిగిన ఇండియన్ ప్రైమ్ ఐకాన్ అవార్డ్స్ ఫంక్షన్‌లో ఇండియన్ గ్లోబల్ ఐకాన్ క్వార్టర్లీ మ్యాగజైన్ ద్వారా ఇండియన్ ప్రైమ్ ఐకాన్ - -బెస్ట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లీడర్‌గా అవార్డు పొందిన మా కెరీర్‌హెల్ప్ - సిస్టకరణం గ్రూప్ అడ్మిన్ శ్రీ మార్కొండపట్నాయికుని గౌరీప్రసాద్‌ను అభినందిద్దాం.

## గైనకాలజీలో పీజీ పూర్తి చేసి గోల్డ్ మెడల్ అందుకున్నారు

శ్రీ బెహరా విజయ చైతన్య భార్య, GVMC కోప్టెడ్ సభ్యుడు శ్రీ బెహరా భాస్కరరావు కోడలు మరియు శ్రీ S M V సత్యన్నారాయణ (స్టీల్ ప్లాంట్) కుమార్తె అయిన డాక్టర్ S V లక్ష్మీ ప్రవీణ్యకు, తన ప్రతిభావంతమైన సేవకు మెరిట్ అవార్డు మరియు గైనకాలజీలో PG పూర్తి చేసినందుకు గోల్డ్ మెడల్, గుంటూరు వైద్య కళాశాలలో 7-3-2023న జరిగిన కార్యక్రమంలో అందించారు.

# కీర్తి కిరీటాలు

## సురభి గ్రూప్ సన్మానాలు

శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ కి అనుసంధానం గా వున్న సురభి ఆధ్యాత్మిక తరంగాల అమృత వాహిని గ్రూప్ లో ఎన్నో భక్తి కిరణాలు కి సంబంధించిన కవితలు, రచనలు అందిస్తున్న విశాఖపట్నం పరిధిలో గల కొంతమంది కవి వర్యులకు మా సంస్థ తరుపున వారు ఇళ్లకు వెళ్లి సన్మానించి గౌరవించడం జరిగింది. ఇంటికి వెళ్ళి సన్మానించడం ఒక సాంప్రదాయం కావాలి. అందులో భాగంగా,



1) అరిపాక మండలం శ్రీ నగర్ కాలనీ కి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జాతీయ అవార్డు గ్రహీత అయినటువంటి శ్రీ అరసాడ సూర్యనారాయణ రావు మాష్టారు గారు, వారి శ్రీమతి సుమా గారికి,



2) రిటైర్ షిప్ యార్డ్ మానేజర్ శ్రీ ఎ. సూర్యప్రకాశరావు, వారి శ్రీమతి కన్యాకుమారి కి,



3)మద్దిలపాలెం లో వున్న మన సురభి సభ్యులు ఏ, పద్యం అయిన, గద్యం అయిన, కవిత్వం, అరుదైన రచనలు రచించి మన అందరిని చక్కటి వాక్ధాటి తో అలరిస్తున్న ప్రముఖ కవి వర్యులు శ్రీ గొడబ లోకమోహనరావు పట్నాయక్ గారు, వారి శ్రీమతి శ్రీ కమల గారి గౌరవంగా సన్మానం చేయడం జరిగింది. మా దైన చిరు ప్రోత్సాహం ఆధ్యాత్మిక రంగంలో కొంతమంది కి అయిన ప్రోత్సాహం ఇవ్వాలనే ఆశయంతో ఈ పురస్కారాలు జరపడం జరిగింది ప్రాణి శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్ తెలిపారు.

## సికింద్రాబాద్ కళాభవన్ లో శ్రీకాంత్ కు ఘన సన్మానం

సర్ సి.వి. రామన్ అకాడమీ వారు 27 వ వార్షికోత్సవం మరియు ఉగాది పురస్కారాలు_ 2023 ను పురస్కరించకుని తే.05.03.2023ది ఆదివారంనాడు హరిహర కళాభవన్ _సికింద్రాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో పలు రాష్ట్రాలకు చెందిన .. యోగ్యులైన కవులకు, రచయితలకు, సంఘ సేవకులకు, పండితులకు దేశవ్యాప్తంగా సర్వే చేసి అందులో 108 మందికి రక రకాలైన అవార్డులను ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ డబ్బీరు శ్రీకాంత్ రచనలకు , సంఘసేవలకు గుర్తింపు పొందిన సహజ కవి బిరుదుతో పాటు అంధ్రలేజెండ్ అవార్డ్ , మహాత్మాగాంధీ నేషనల్ అవార్డ్ , స్వామీ వివేకానంద మెమోరియల్ నేషనల్ అవార్డ్, బెస్ట్ కవి అవార్డ్ , సంఘసేవలో ఎక్సెలెన్స్ అవార్డు, బెస్ట్ హ్యూమానిటీ అవార్డ్ , విశిష్ట సేవరత్న పురస్కారం , ఆంధ్రకేసరి సేవారత్న అవార్డ్ , మాన్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ లిటరేచర్ & మేనేజ్మెంట్ అవార్డ్ , వెరీ ఇన్స్పైరింగ్ పర్సన్ (VIP) అవార్డ్ , గురజాడ వెంకట అప్పారావు స్ఫూర్తి అవార్డ్ లవంటి అనేక అవార్డులతో పాటు కలం స్నేహితులు కళా వేదిక మరియు అనేక ఉగాది పురస్కారాలను , సుమారు రెండు వందల వరకూ రచనలూ, కవితలు పోటీలు లో పాల్గొని సంపాదించుకున్న ప్రశంసా పత్రాలు నూ పరిశీలించి , శ్రీ కాంత్ కు దుశ్శాలువ, శిరోదారణ, సువర్ణకంకణం, ఒక పెద్ద జ్ఞాపికను బహుకరిస్తూ, రచనా వైభవ సామ్రాట్ బిరుదును ప్రదానం చేశారు .



ఈ సందర్భముగా శ్రీ డబ్బీరు శ్రీకాంత్ లేఖ తో మాట్లాడుతూ.

ఈ సన్మానం ప్రముఖ సినీ నటుడు శ్రీ సుమన్ , విశ్రాంత న్యాయమూర్తి గారు , ప్రముఖ పోలీస్ అధికారి (DSP) గు , మరియొక పోలీస్ అధికారి (ACP) ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ మహేంద్ర , ప్రముఖ పండితులు మొదలైన పెద్దల చేతులు మీదుగా ఈ సన్మానం జరగడం సుమారు రెండు వేల మంది అతిరధ మహారధులు మధ్య కరతాళ ధ్వనులతో నాకు ఇంతటి మహత్తరమైన సన్మానం జరిగినందుకు .. నాకీ అవార్డ్ ప్రధానం చేసిన సర్ CV రామన్ అకాడమీ వారికి ధన్యవాదములు

వారికి లేఖ అభినందనలు.

## జాతీయ సారాభాయ్ టీచర్ సైంటిస్ట్ అవార్డు కు ఎన్నిక

విజయనగరంజిల్లా రేగిడి పట్టణంలోని జిల్లాపరిషత్ హైస్కూలు లో సైన్స్ టీచరుగా పనిచేస్తున్న మన శిష్టకరణ ఉపాధ్యాయిని శ్రీమతి బూరవిల్లి ఉమామహేశ్వరి కి జాతీయస్థాయి సారాభాయి టీచర్ సైంటిస్టు అవార్డు 2022 లభించింది. ఈ అవార్డు దేశంమొత్తంమీద పది మంది ఎంపికకాగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఈమె ఒక్కరే ఉండడం విశేషం. వీరికి అభినందనలు.




## E & C లో డాక్టరేట్ కైవసం

శ్రీ లోచర్ల రాజేష్ ఇటీవలే కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ, విజయవాడ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. శ్రీ రాజేష్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీకి చెందిన పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్ అయిన హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ECIL)లో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. రాజేష్ విజయనగరానికి చెందినవారు, హైదరాబాద్‌లోని JNTU నుండి M. Tech పూర్తి చేసారు, B.Tech లో గోల్డ్ మెడలిస్ట్, ఇంటర్మీడియట్‌లో జిల్లా 1వ ర్యాంక్, SSCలో జిల్లా 2వ ర్యాంక్. లేఖ తన ప్రయత్నాలన్నీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.




## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంపిక

కొమ్మాది కార్పెంటరీ కాలనీ వాస్తవ్యులు శ్రీ డబ్బీరు కృష్ణచంద్రిక & కీ. శే. డి.పి. పట్నాయక్ దంపతుల కుమార్తె, చిరంజీవి డబ్బీరు ప్రమీల పట్నాయక్ చిన్నతనం నుంచి కల్చరల్ యాక్టివిటీస్ పై ఆసక్తితో, పట్టుదలతో ఉత్సాహంగా పాల్గొంటూ, తన తల్లి సహకారంతో వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ లో చేరి తన ప్రతిభతో ఎంతోమంది ప్రముఖులు చేతుల మీదుగా అవార్డ్స్, గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకుని ప్రశంసలు పొందుతుంది.

చిన్నారి డబ్బీరు. ప్రమీల మధురవాడ, చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్ 9వ తరగతి చదువుతుంది.

ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ టీం తరపున, ఆల్ఇండియా JAMBOREE కల్చరల్ ప్రోగ్రాం ఎన్నికైనది. ఈ శుభ సందర్భంలో ఎండాడ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు తరపునుండి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు.



# సంపాదకీయం

## శ్రీ శోభకృత్
## ఉగాది శుభాంక్షలు

సమస్త శిష్టకరణ బంధువులు కు లేఖ హృదయపూర్వక నమస్సుమాంజలి.

శ్రీ శోభకృత్ నామ తెలుగు సంవత్సర శుభాకాంక్షలు. ఈ సంవత్సరం శిష్టకరణ లోగిళ్లలో సుఖ శాంతులు, ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలతో వెల్లివిరియలని లేఖ కోరుకుంటుంది.

ఈనెలలో మనము వసన్తోత్సవం తో పాటు శ్రీరామ నవమికూడా భక్తి శ్రద్ధలు తో జరుపుకున్న ము.

ఉగాది వేడుకలు మన శిష్టకరణాలు పెద్ద ఎత్తున పాల్గొనడం ఆనందదాయకం. సేవాభావం తో తోటి శిష్టకరణాలకు ఉగాది కానుకలు పంపిణీ, పురస్కారాలు, మరియు కవి సమ్మేళనాలలో హడావుడి గా గడిపారు. ముందు పేజీలలో మాకు అందిన వివరాలను ముద్రించాము.అలాగే శ్రీరామనవమి వేడుకలు లో పాల్గొని తమ భక్తి శ్రద్ధలను చాటుకొన్నారు.

అంతేకాక రాజకీయము గా కూడా ఈ నెల మనవారుని ప్రాముఖ్యత లో తెచ్చింది. ముఖ్యముగా మనవారు ఎక్కువ గా ఉన్న ఉత్తరాంధ్రలో, అది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అన్ని కుల సమీకరణాల తో మన కులం ను కూడా రాజకీయవేత్తలు ముందస్తు లో పెట్టి ఓట్లకై అభ్యర్థించారు. అంతే కాక ఎన్ని ఒడిదుడుకులు ఉన్న మన వారే ఒకరు పోటీ చేయడం కూడా హర్షణీయం. అలాగే మనవారు కూడా తమ, తమ ఆత్మప్రభోధానుసారం పార్టీ ల కు తమ సేవలు అందించారు.

ఈ సందర్భముగా జరిగిన ఒక ఆత్మీయ సమ్మేళనం లో వేరు వేరు శిష్టకరణము సంఘాల పెద్దలు ఒక వేదిక పై అలంకరించడం ఒక కనుల పండుగ. ఇది అధికార పార్టీ తరుపున జరిగి, ఆ పార్టీ నాయకులు వేదిక మీద శిష్టకరణ అభ్యున్నతి కి పాటుపడతామని చెప్పడం అభినందనీయం. ఇలాగే ఒ బి సి సాధనలో కూడా సమిష్టిగా కలసి కట్టుగా పోరాడుతే ఒ బి సి మనకు అందని ద్రాక్ష కాదు. సరే జ యాపజయాలు దైవదీనాలు...ఇపుడు ముందు, ముందు మరిన్ని ఎన్నికలు ఉన్నాయి...ఇప్పటినుంచే మనవారు లబ్ధి పొంది తే మన ఓటు వారికే అని అర్థము చేసుకుని వారు శిష్టకరణాల అభ్యున్నతి కి,మరియు మనకి పోటీ చేసే అవకాశం కూడా వస్తే బాగుంటుంది.

అలాగే గెలిచిన వారికి ఒక వర్గం శిష్టకరణ వారిచే అభినందన సభ జరిగింది..వారు ప్రస్తుతం పరిస్థితి లో చెప్పిన ప్రకారం ,తమ పరిధి లో శిష్ట కరణాలు కు ఏ విధముగా సహాయపడగలరో వేచి చూడాలి. మొత్తానికి శిష్టకరణాల్లో రాజకీయ చైతన్యం మరియు రాజకీయ చింపుకుపోవడం వాళ్ళ తోటి శిష్టకరణాలకు లబ్ధి పొందితే , అంతకంటే కావలిసింది ఏముంది?

మరోసారి నూతన శుభాకాంక్షలు తెలుపుతూ

"సర్వ శిష్టకరణం సుఖినోభవంతు"

*- జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

*ప్రధాన సంపాదకులు ,శిష్టకరణం లేఖ*

# ముఖాముఖీ

## శాస్త్రవేత్త నుండి సేవ, ఒక చెప్పుకోదగ్గ ప్రయాణం

***AHV 3 (సూర్య) మరియు AMV 4 (దుర్గ) అనే రెండు మెస్తా రకాలను విడుదల చేయడానికి గుర్తించబడిన ఒక వ్యవసాయ శాస్త్రవేత్త తన సామాజిక సేవా కార్యక్రమాలకు సమానంగా గుర్తించబడ్డాడు. మేస్తా (తెలుగులో గోగు నార) అనేది జనపనారతో సమానమైన పంట, మరియు రెండూ మార్కెట్‌లో సమానంగా వ్యాపారం చేస్తాయి. డాక్టర్ అరికతోట కనకరాజు సాధకుడి నుండి మానవ సేవ వైపు ప్రయాణం గురించి వినడానికి లేఖ శ్రీకాకుళం లో అతని తలుపు తట్టింది. మనం విందాం.***



| | |
|---|---|
| **తండ్రి:** | ఎ. కూర్మన్న |
| **తల్లి:** | దివంగత ఎ. పోలమ్మ |
| **భార్య:** | డాక్టర్ ఉమ |
| **స్వస్థలం:** | అరికతోట, విజయనగరం జిల్లా. |

***దయచేసి మీ విద్యాభ్యాసం గురించి మాకు చెప్పండి.***

నా చిన్ననాటి చదువు అరికతోట నుండి ప్రారంభమై, డాబాగార్డెన్స్ మరియు అనకాపల్లి సమీపంలోని గవరపాలెంలో ఉన్నత పాఠశాల. AVN కళాశాల నుండి PUC, B.Sc. (Ag) వ్యవసాయ కళాశాల, బాపట్ల నుండి, M.Sc. ఒరిస్సా యూనివర్శిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ, భువనేశ్వర్ నుండి, చివరకు Ph.D. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ కళాశాల వరకు సాగింది.

***దయచేసి మీ వృత్తి గురించి.***

నేను రాజేంద్రనగర్‌లోని రైస్ ప్రాజెక్ట్‌లో ఆరు నెలల స్వల్ప కాలానికి నా వృత్తిని ప్రారంభించాను. నేను ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో (APAU ఇప్పుడు PJTSAU) అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికైన తర్వాత, నేను అనకాపల్లిలోని చెరకు పరిశోధనా కేంద్రంలో పోస్టింగ్ పొందాను 3 సంవత్సరాల తరువాత, ఆమదాలవలసలోని మెస్తా రీసెర్చ్ స్టేషన్‌కు బదిలీ అయ్యి నేను 20 సంవత్సరాలు కీటక శాస్త్రవేత్తగా పని చేశాను. నేను అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొంది శ్రీకాకుళం సమీపంలోని నైరా వ్యవసాయ కళాశాలకు బదిలీ అయ్యాను. నేను అక్కడ 9 సంవత్సరాలు ఉండి, ఆ తర్వాత ఆమదాలవలసలోని వ్యవసాయ పరిశోధనాస్థానానికి ప్రొఫెసర్‌గా పదోన్నతిపై వెళ్లి స్టేషన్‌కు నాయకత్వం వహించాను. రెండేళ్లు కొద్ది కాలం పనిచేసిన తర్వాత అక్కడే పదవీ విరమణ చేశాను. నేను అఖిల భారత సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ మొదలైన వాటికి హాజరయ్యాను మరియు 24 పరిశోధనా పత్రాలను సమర్పించాను.

నా ఉద్యోగానికి మూడు విధులు ఉన్నాయి: పరిశోధన, బోధన మరియు విస్తరణ. విస్తరణ అనేది రైతులకు నేరుగా చేరుకోవడం మరియు వారికి సైన్స్ మరియు టెక్నాలజీని బదిలీ చేయడం. నా పరిశోధనలో, నేను రెండు రకాల మెస్తా (గోగు)ను అభివృద్ధి చేసాను మరియు నేడు ఈ రకాలు ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరాది రాష్ట్రాలలో విస్తృతంగా పండిస్తున్నారు. ప్రొఫెసర్‌గా, నేను నా సబ్జెక్టులను బి.ఎస్‌సి వ్యవసాయ విద్యార్థులకు బోధించాను.

***మీరు మీ సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా ప్రసిద్ధి చెందారు. ఎలా మరియు ఎందుకు?***

ఇతర కార్యకలాపాలు కూడా చేయడానికి దేవుడు నాకు తగినంత శక్తిని ఇచ్చాడు. నేను అనాథ గృహాలు మరియు ఛారిటబుల్ ట్రస్ట్‌లకు విరాళాలు ఇస్తాను. పేద పిల్లల పరీక్ష ఫీజు కూడా నేను చెల్లిస్తాను. నా విరాళాలు సాంస్కృతిక మరియు క్రీడా కార్యక్రమాలకు కూడా వెళ్తాయి. నేను సందర్భం లేదా సీజన్‌ను బట్టి బెడ్ షీట్లు, టోపీలు మరియు పంచాంగాలను పంపిణీ చేస్తాను. ఇది కాకుండా, సహాయం కోసం నన్ను సంప్రదించే పేదలకు నా సహాయాన్ని అందిస్తాను. ఈ మధ్యనే శ్రీ సత్యసాయి పెద్దమందిరం, శ్రీకాకుళం, మందిరంలో ఉంటూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న దీన జనోధారణ విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లింపు కోసం డబ్బును అందించాను. ఇది నాకు చాలా సంతృప్తిని ఇస్తుంది, కాబట్టి నేను చేస్తాను. నేను మన సంఘానికి కూడా నా సహాయ హస్తాన్ని అందిస్తాను. శిష్టకరణం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నేను రూ.50,000/- అందించాను.

***మీరు ఏదైనా చెప్పాలనుకుంటున్నారా లేదా కోరుకుంటున్నారా?***

నా చదువుకు నిధులు సమకూర్చిన మా అన్నయ్య, ఏపీ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ దివంగత ఎ. సత్యారావుకే నా విజయానికి కారణమని చెబుతున్నాను. శ్రీకాకుళంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన నా భార్య డా. ఉమ, రిటైర్డ్ డిప్యూటీ సివిల్ సర్జన్ నా కెరీర్‌లో నా వెంటున్నారు. నేను నా తల్లి మరియు సోదరుడిని కోల్పోయినపుడు నేను నిరాశకు గురయ్యాను.

మనలో చాలా మందికి తెలియని చాలా సమాచారంతో లేఖ మన కమ్యూనిటీ ప్రజలను కలుపుతోంది. వార్తాలేఖను తీసుకురావడం నిజంగా చాలా కష్టమైన పని. ఏదైనా సహాయం, సూచన లేదా సలహా కోసం నన్ను సంప్రదించమని మన శిష్టకరణం సంఘానికి లేఖ ద్వారా నా సందేశాన్ని తెలియజేస్తున్నాను.

*మన సంఘానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చినందుకు డాక్టర్ కనక రాజుకు లేఖ తన కృతజ్ఞతలు తెలియజేస్తూ, అతని నైపుణ్యాలను గమనించి, వ్యవసాయ సంబంధిత సమస్యలపై, ముఖ్యంగా తెగుళ్ల నియంత్రణపై శాస్త్రీయ సలహాలు తీసుకోవాలని తెలియజేస్తున్నాం. లేఖ అతని ప్రయత్నాలన్నిటికీ శుభాకాంక్షలు తెలియజేస్తుంది.*

*ముఖాముఖీ- జె.వి.చంద్ర బాబు*

*సంకలనం - మంత్రి నరసింహారావు*

# బహిరంగ వేదిక

## విశాఖ స్టీల్ ప్లాంట్ గౌరవం

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం అనేది యావత్ భారత దేశానికే తలవంపులు. ఎందుకంటే భారతదేశంలో అత్యంత విలువైనది, అతి పెద్ద సంస్థ, నాణ్యతలో మొదటిస్థానం సంపాదించుకున్న సంస్థ వైజాగ్ స్టీల్ ప్లాంట్.

విశాఖ ఉక్కు కర్మాగారం రావడానికి ఎంతో మంది ప్రాణ త్యాగాలు, ఎంతో మంది నిరాహారదీక్షలు, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానంద రెడ్డి వంటి ఎంతో మంది నాయకుల పోరాటాలు, ఎంతో మంది నిపుణుల పరిశీలనానంతరం అప్పటి ప్రధానమంత్రి "శ్రీమతి ఇందిరా గాంధీ" గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీద ఉన్న అభిమానం తో, అతిపెద్ద ఓడరేవు గల సముద్రతీరం కలిగి ఉన్నందున, ఎగుమతులకు... దిగుమతులకు అనుకూలమై ఉన్నప్రదేశం విశాఖపట్నం గా ఎంచి, అతి కష్టం మీద 1971 వ సంవత్సరం జనవరి నెల తే.20ది ని అప్పటి మన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారు శంకుస్థాపన చేశారు.

దీని కోసం 64 గ్రామాల ప్రజలు... వాళ్ల తర తరాల ఇళ్లని, పొలాలను ధారాదత్తం చేసి 22,000 ఎకరాలు ఇవ్వగా, కురుపాం మహారాజులు 6,000 ఎకరాలు భూమిని విరాళంగా ఇచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయడానికి సుమారు 20 సంవత్సరాలు పట్టింది. 1992 సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి శ్రీ PVనరసింహ రావు గారు లాంఛనంగా ప్రారంభించి... జాతికి అంకితం ఇచ్చారు.

అప్పటి నుండి ఇప్పటి వరకూ ఎంతో లాభాల బాటలో నడుస్తున్న ఈ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను తమ స్వాలాభాల కోసం ఇప్పటి మన దేశ /రాష్ట్ర నాయకులు ప్రైవేట్ వాళ్ళకి అమ్ముకోవడం మన దౌర్భాగ్యం. దేశ సంపదను రక్షించి, అభివృద్ధి పథంలో నడిపించవలసిన మన నాయకులు ప్రభుత్వ సంపదలను ఎవరికో అమ్మకాలు పెట్టడం అంటే మన దేశానికే సిగ్గుచేటు. ప్రభుత్వ భూములను, కర్మాగారములనూ, ప్రభుత్వ ఆస్తులనూ తాకట్టు పెట్టడం. లేక ప్రైవేట్ వాళ్ళకి అమ్ముకోవడం అన్నది నీచ మైన పని. నాయకులు అన్నవాళ్లు ఉన్న కర్మాగారాలను అభివృద్ధి చేయడం, కొత్త కర్మాగారాలు కోసం పాటు పడడం చేస్తే... దేశంలో నిరుద్యోగ సమస్య, ఆర్థిక సమస్య నివారణ చేసినవాళ్ళు అవుతారు. కానీ ఉన్నవి అమ్మేస్తే దేశం ఆర్థిక సంక్షోభంలో పడిపోయే ప్రమాదముంది.

ప్రాణ త్యాగాలు చేసిన వారిలో ఒక చిన్న పిల్లవాడు కూడా ఉన్నాడు. నిరాహార దీక్షలు చేసిన వారిలో గుంటూరుకు చెందిన "శ్రీ అమృతరావు" గారు ముఖ్యులు. ఎందుకంటే ఆయన దీక్షలో ఉండగా ప్రాణాపాయ స్థితిలో ఉండగా కేంద్రప్రభుత్వం అప్రమత్తమై, వెంటనే దిగి వచ్చి విశాఖపట్నం కి స్టీల్ ప్లాంట్ ప్రకటించింది. పోరాటంలో పోలీస్ ల లాఠీ ఛార్జ్ లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఇలా ఎంతో మంది ప్రాణాలను పోగొట్టుకొని, ఉన్న ఊళ్లను, ఇళ్లను, పొలాలను వదిలి, ముందు తరాల భవిష్యత్తు బాగుంటుందని ఆలోచించి, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఉద్యమాలు చేసి, సంపాదించుకున్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ వాళ్ళకి అమ్ముకోవడం కేంద్ర ప్రభుత్వం కి ఎంతవరకూ సమంజసం ?

వైజాగ్ స్టీల్ ప్లాంట్ లో సుమారు 70,000 మంది ఉద్యోగులు (ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ) పని చేస్తున్నారు. ఇది ప్రైవేటీకరణ అయిపోతే సగానికి పైగా రోడ్డున పడతారు. వారి పరిస్తితి ఏమిటి? కాబట్టి కేంద్ర ప్రభుత్వం వారు ఈ సంస్థను ప్రైవేటు వారి చేతిలో పెట్టకుండా, దానికి కావలసిన గనుల కేటాయింపును కేంద్ర ప్రభుత్వం సకాలంలో జరిగేలా చూసుకుంటే స్టీల్ ప్లాంట్ మళ్ళీ మంచి లాభాల బాటలో నడుస్తుంది. అందులో పనిచేసే ఉద్యోగస్తులు అందరూ కష్ట పడి పనిచేస్తారు కాబట్టి కేంద్ర ప్రభుత్వం వారు ప్రైవేటీకరణ అన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని మళ్ళీ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ని యథాతథంగా నడిపిస్తే.... విశాఖపట్నానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, భారత దేశానికి... గౌరవం నిలబెట్టడం తో పాటు వారికి... ఉద్యోగస్తులు, వ్యాపారులను, ప్రజలు ఎప్పుడూ కృతజ్ఞతా పూర్వకంగా ఉంటారు.

జై వైజాగ్ స్టీల్ ప్లాంట్. జైఆంధ్రప్రదేశ్. జై భారత్.

*స్వీయ రచన - Dr. డబ్బీరు శ్రీకాంత్*

## అహం పక్కనెట్టి - కులం పై మనసు పెట్టి...

కలం పట్టి
కదం తొక్కి
గత కాలపు స్మృతులు తట్టి
సమ జీవవు గతులపై బాణం ఎక్కు పెట్టి
అహాలన్నీ పక్కనెట్టి
కులం పైనే మనసు పెట్టి
రాసేద్దాం ప్రభుత్వానికి చిట్టి

శిష్ట కరణం ధాటి
కోల్పోయిందని చాటి
ప్రతి మనసును మీటి
ఐకమత్యపు కన్ను గీటి
ఊదేద్దాం విజయంతో సీటీ

టీచరయినా
ప్లీడరయినా
పాఠ మయినా
వ్యాజ్య మయినా
శిష్ట కరణం గొంతుక
సాటి ఎవరూ లేరిక

అనేలా
వినేలా
కనేలా
రగిలేలా
మండాలి కుల జ్వాల
బాల భవిత అంబరం అందుకునేల
జై శిష్ట కరణం... జై శిష్ట కరణం

*- ఢిల్లీ శంకర్ పట్నాయక్ పక్కి*

## అన్ని సంఘం మీటింగ్ లకి వెళుతూ ఉండండి

మనవాళ్ళు వీలున్నంత వరకు బంధుత్వాలు పటిష్ఠ పరుచుకోండి... అన్ని సంఘం మీటింగ్ లకి వెళుతూ ఉండండి.

సొంత కుటుంబాలలో, చాలా కుటుంబాలు కలహాలుతో దూరమవుతున్న ఈ రోజుల్లో, మన జాతివాళ్ళు అందరూ ఒక దగ్గర చేరితే ఆ కలయికలో ఉండే ఆనందమే వేరు. కేవలం సంబంధాలు కోసం వివాహ వేదిక గ్రూప్లో ఉండడం పిల్లలుకి పెళ్లి అయిపోయాక ఈ సమాజం తో సంబంధం లేదు అని లెఫ్ట్ అయిపోతే ఇంకెందుకు, జనరల్ గ్రూప్ ల్లో ఎందుకు ఆడ్ చేస్తారు? మనమంతా ఒక కుటుంబం అనేకదా? ఎక్కువ వాట్సాప్ గ్రూప్ లు అనుకోండి కొన్ని గ్రూప్లు నుంచి బయటకు వెళ్ళొచ్చు. కొందరు నాకు ఈ ప్రపంచంతో సంబంధం లేదు అని బయటకు వెళుతుంటారు.... మన వాళ్ళు ఏ సమావేశాలు కి ఎట్టెండ్ కారు. అప్పుడు మన కులం వాళ్ళు గురించే కాదు మన కులం గొప్పతనం కూడా మరుగున పడుతుంది.....

ఇంటిపేర్లు, గోత్రాలు ఇలా ప్రతీ విషయాల్లో డౌట్స్ వస్తూనే ఉంటాయి. ఈ రోజుల్లో కూడా ఇంకా డౌట్స్ అంటే మనం ఎక్కడవున్నాం.. ఇప్పుడున్న సాంకేతిక పరిస్తుతులులో వరల్డ్ ఒక గ్లోబలైజేషన్.... ప్రపంచమే ఒక కుగ్రామం.... ఇదంతటికి కారణం ఒకరితో ఒకరికి పరిచయాలు లేకపోవడమే. సమావేశాలుకి రండి. పిల్లలు కి మోరల్ వేల్యూస్ నేర్పించండి... కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయండి ఆలోచించండి

*- హరిబాబు బలివాడ*

# బహిరంగ వేదిక

## 'ఆర్ఆర్ఆర్' తెలుగు సినిమాలోని అవార్డ్ విన్నింగ్ సాంగ్ - 'నాటు-నాటు'

**95వ అకాడమీ అవార్డ్స్‌లో ఆస్కార్స్‌లో 'నాటు నాటు' పాట 'ఉత్తమ ఒరిజినల్ సాంగ్'గా నిలిచింది. గోల్డెన్ గ్లోబ్ అవార్డులను గెలుచుకున్న మొదటి భారతీయ సినిమా పాట ఇది.**

డివివి దానయ్య, కథా రచయిత వి. విజయేంద్ర ప్రసాద్ (ఎస్ఎస్ రాజమౌళి తండ్రి), దర్శకుడు & సహ రచయిత రాజమౌళి నిర్మాణంలో ఆర్ఆర్ఆర్ సినిమా రూపొందింది. అన్నింటికీ దర్శకుడే కీలకం. అతను కథ, సంభాషణలు, సన్నివేశాల సీక్వెన్సింగ్ మొదలైనవాటిని తిరిగి వ్రాయగలడు. దర్శకుడు నటీనటులు, సంగీత దర్శకుడు, గీత రచయితలు, కొరియోగ్రాఫర్, సౌండ్ డిజైనర్, సెట్ డిజైనర్లు, సినిమాటోగ్రాఫర్లు, డబ్బింగ్ ఆర్టిస్టులు మొదలైన వారిని ఎంపిక చేసుకుంటాడు. సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి & దర్శకుడు రాజమౌళి ఈ 'నాటు-నాటు' పాటను చంద్రబోస్‌కి సాహిత్యం కోసం అందించారు. అతను మొదట రాజమౌళి యొక్క బ్రీఫ్‌పై చాలా సింపుల్‌గా పాటను స్క్రిప్ట్ చేశాడు. ఇది కథలో ఒక కథనంగా ఉండాలి, పడమర మరియు తూర్పుల మధ్య ఒకే ఒక ప్రధాన షరతుతో కూడిన నృత్య పోరాటం, "సాహిత్యంలో ఎక్కడా, మరొకరిని బాధపెట్టడం, విమర్శించడం లేదా అగౌరవపరచడం ఉండకూడదు!" బోస్ 90% పాటను సగం రోజులో మాత్రమే స్క్రిప్ట్ చేసాడు, కానీ పూర్తిగా నిర్మించడానికి ఒకటిన్నర సంవత్సరాలు పట్టింది. స్క్రిప్ట్‌పై కీరవాణి 20కి పైగా ట్యూన్‌లను కంపోజ్ చేశారు మరియు ఓటింగ్ మొదలైన తర్వాత ఇది ఖరారు చేయబడింది. ఎవరైనా డ్యాన్స్ చేయాలనే విధంగా బీట్‌లు ఉండాలి అని ఇన్‌పుట్ ఇచ్చారు. కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్ స్టెప్పులు చాలా సింపుల్‌గా ఉండాలనీ, ఇంకా ప్రత్యేకంగా ఉండాలనీ, "ఎవరైనా డ్యాన్స్ చేయగలిగేలా ఉండాలి" అని దర్శకుడు ప్రేమ్ రక్షిత్‌కి క్లుప్తంగా అందించారు. హుక్ స్టెప్‌ను ఖరారు చేయడానికి ఇది 100కి పైగా వేరియేషన్‌లను తీసుకుంది. దాని స్టెప్పులతో కూడిన వీడియో సాంగ్ చాలా వైరల్ అయ్యింది, ఇది 2 స్నేహితుల జంటగా మాత్రమే కాకుండా 2 సోదరులు, 2 సోదరీమణులు, జంట ద్వారా కూడా ప్రదర్శించబడుతుంది మరియు ఇది చాలా సోషల్ మీడియా మరియు ఫంక్షన్లలో ఏ విధంగా మరియు ఎక్కడ ప్రదర్శించబడినా అది అందరినీ అలరించింది.

ఈ అవార్డుతో, నేను మరియు తారాతోరణం (స్టార్ కాస్ట్), వాస్తవానికి చిత్ర నటీనటులు(ఫిల్మ్ టీమ్ కాస్ట్) అనే నా 15 సంవత్సరాల గత ఆలోచనలను రివైండ్ చేస్తున్నాను, ఇది ప్రారంభంలో ప్రదర్శించబడినప్పుడు విమర్శలకు గురికాబడినది. సినిమాకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు?" ఫిల్మ్ టీమ్ స్క్రోలింగ్ చాలా వేగంగా ఉందని నేను అనుకున్నాను, పేలవమైన స్పష్టత మరియు టీమ్ ఫోటోగ్రాఫ్‌లు ఎప్పుడూ ప్రదర్శించబడవు. మరింత వివరణాత్మక సమాచారంతో సినిమా నిడివిని మరో 5 నిమిషాలు పెంచడానికి ఎంత పడుతుంది? బహుశా ఇది చాలా ఆకర్షణీయంగా లేదా ఆసక్తికరంగా ఉండదా? పబ్లిసిటీ సాధారణంగా కనిపించే వాటికి మాత్రమే వెళుతుంది, అంటే కేవలం నటీనటులు మాత్రమే. విజువల్స్‌గా ఎన్టీఆర్ మరియు రామ్ చరణ్‌లు విన్నది లేదా సృజనాత్మకత మరియు ఇతర తెలివితేటల ఇతర భాగాలతో పోలిస్తే మొదటి ఇంప్రెషన్ మరియు లాంగ్ స్టాండింగ్ మెమొరీగా ఉంటాయి, ఎందుకంటే మనం వాటిని మరింత సులభంగా అర్థం చేసుకోగలము, ఆకర్షించగలము మరియు తెలుసుకోవగలము. తెర వెనుక ఉన్నది మరియు వారి తెలివితేటలు మరియు సృజనాత్మకత సాధారణంగా ప్రజలకు చేరవు. విన్నదాని కంటే కంటికి కనిపించేది మొదట దృష్టిని ఆకర్షిస్తుంది. అందువల్ల ఎక్కువగా నటులు మరియు తరువాత గాయకులు ఎక్కువ దృష్టిని ఆకర్షిస్తారు. చివరగా దర్శకుడు, రచయిత, కొరియోగ్రాఫర్, సినిమాటోగ్రాఫర్, సౌండ్ ట్రాకర్, డబ్బింగ్ ఆర్టిస్టులు మొదలైన వారి సృజనాత్మక




మేధస్సుకు సంబంధించింది. ఈ మధ్యనే, మీడియా కారణంగా సామాన్య ప్రేక్షకులు వారి గురించి ఎక్కువగా తెలుసుకుంటున్నారు. కాకపోతే కనిష్ట శాతం మరియు ఫిల్మ్ సర్కిల్ తప్ప, 'బిహైండ్ ది సీన్' సిబ్బంది గురించి ప్రజలకు తెలియదు. నిజానికి ఇది ఒక సంస్థ లేదా కుటుంబంలోని ఏదైనా బృందానికి వర్తించే విషయం. కనిపించని రకాల కంటే కనిపించే వ్యక్తులు మెరుగైన క్రెడిట్‌ను పొందుతారు.

'నాటు-నాటు'కి తిరిగి వస్తే, పాట క్రెడిట్ 6-టీమ్ (సంగీత కంపోజర్, లిరిసిస్ట్, కొరియోగ్రాఫర్, 3 R'లు) లేదా 9-టీమ్ (2 గాయకులు & సినిమాటోగ్రాఫర్‌లను జోడించడం) కి చెందాలని ఎవరైనా అనుకోవచ్చు. మొదట్లో నా ఆలోచనలు ఆ కోవలోనే నడిచేవి. కానీ వాస్తవం ఏమిటంటే అవార్డులు తప్పనిసరిగా వీడియోల వైరల్‌ల ద్వారా వెళ్లవు, కానీ దాని నిజమైన అర్థంలో అది లోతుగా డైవ్ చేయబడింది. లోతైన సారాంశం ఏమిటంటే, చంద్రబోస్ అహంకారం, బలం మరియు నేటివిటీని వర్ణించే బలమైన స్క్రిప్ట్ లిరిక్స్ లేకుండా, కీరవాణి అటువంటి సంగీతాన్ని శక్తివంతమైన బీట్‌లతో కంపోజ్ చేయలేరు. అయితే, రాజమౌళి అంతర్దృష్టి, చక్కటి ట్యూనింగ్ మరియు ఆమోదం అలాగే కొరియోగ్రాఫర్ యొక్క వినూత్నతతో పాటు అత్యుత్తమ సినిమాటోగ్రఫీ ఆస్తులుగా ఉంటాయి. నటీనటుల ఎనర్జీ మరియు సింక్రొనైజ్డ్ స్టెప్పులు గ్లామరస్‌గా ఉంటాయి. ఇంకా, 'ఎన్టీఆర్‌లాగా, రామ్‌చరణ్‌లాగా ఎవరూ డ్యాన్స్ చేయలేదా?' అని ప్రశ్నిస్తే 'నో'! ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ఈ స్టెప్పులను కాపీ చేసి, సమాంతరంగా తమ డ్యాన్స్ వీడియోలను రికార్డ్ చేశారు కాబట్టి. 'కాల భైరవ లేదా రాహుల్ సిప్లిగంజ్ పాడిన విధంగా ఈ పాట పాడడాన్ని సమర్థించగల ఇతర గాయకులు ఎవరైనా ఉండవచ్చా?' అని మనం అనుకుంటామా? 'ఇంతకుముందు, భారతదేశంలో చేసిన మంచి డ్యాన్స్ కొరియోగ్రాఫ్ స్టెప్పులు వైరల్‌గా మారలేదా?' మనం బహుశా 'అవును' అని చెప్పవచ్చు. 'ఇతర వీడియోలు చాలా లేవా, అక్కడ సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉందా?' మనం 'అవును' అని చెప్పగలం. ఏది ఏమైనప్పటికీ, టీమ్ వర్క్ నిజంగా ముఖ్యమైనది మరియు ప్రత్యేకతను సృష్టించడానికి విలువను జోడిస్తుంది. ఇంకా సాహిత్యం మరియు సంగీతం సరళమైన, మోటైన మరియు అసలైనదిగా సృష్టించబడ్డాయి. ఇది నేటివిటీ, బలం, గర్వం, పోరాడే సామర్థ్యం, జాత్యహంకారం వైపు నృత్యం ద్వారా పోరాడడం, అనేక మంది ఆసియన్లకు ప్రాతినిధ్యం వహిస్తుంది, తూర్పు మరియు పడమర మధ్య వివక్షను సూచిస్తుంది. ఇది పూర్తి కథను వివరిస్తుంది మరియు ప్రధాన కథలో భాగం అవుతుంది. మరియు ఇప్పుడు నేను ఇలా అడుగుతాను "ఇలాంటి పాటను మరెవరైనా రాయగలరా మరియు మరెవరైనా ఇలాంటి పాటను కంపోజ్ చేయగలరా?" అందుకే మేము ఈ సంవత్సరపు 'ఉత్తమ ఒరిజినల్ సాంగ్' అవార్డుతో ఇక్కడ ఉన్నాము.



విజయవంతమైన రోజున, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సినిమాను మళ్లీ చూడాలనే స్ఫూర్తిని పొందాను. మొదటి వాచ్‌లో, నేను చాలా మంది ఇతరులలాగా ఆకట్టుకోలేదు. కొన్ని సినిమాలు చాలా గ్లామర్‌గా లేదా చాలా సెన్సిటివ్‌గా ప్రేక్షకులను ఆకర్షిస్తాయి. కానీ కొంతమందికి కథ లేదా దాని మేకింగ్‌కి సమకాలీకరించడానికి సమయం పట్టవచ్చు. హాస్యాస్పదమైన విషయం ఏమిటంటే, ఒక బ్లాక్‌బస్టర్ సినిమా పాటలతో నేను నిరాశ చెందాను మరియు ఈ రోజు మనం ఆస్కార్‌తో ఉన్నాము! అవి చాలా సంగీతపరంగా లేదా చాలా ఆకర్షణీయంగా లేవని నేను భావించాను, అయితే పాటలు కేవలం స్టోరీ లైన్ కోసం మాత్రమే ఉన్నాయని మరియు అది సినిమా ప్యాకేజీని రూపొందించడానికి పడదని నెమ్మదిగా తెలుసుకుంటారు. తరచుగా మనం అంచనాలు మరియు పోలికలతో చిక్కుకుంటాము మరియు స్వతంత్రంగా ఏదైనా చూడటంలో విఫలమవుతాము.

అతి తక్కువ డైలాగ్‌లతో అర్థమయ్యేలా ప్రభావవంతంగా వివరించే సాధారణ సార్వత్రిక కథ. కొన్ని సమయాల్లో సంక్లిష్టత కంటే సరళమైన విషయాలను సృష్టించడం చాలా కష్టం. చారిత్రక చలనచిత్రాలు సాధారణంగా ఒక నిర్దిష్ట నమూనా మరియు ప్రేక్షకులను కలిగి ఉంటాయి, అయితే ఇది అన్ని వయసుల వారు, లింగం మరియు దేశాల ప్రజలు చూడగలిగే బహుముఖ నమూనాలో రూపొందించబడింది. నమ్మశక్యం కానిది - సినిమాటోగ్రఫీతో నిజ జీవితం మరియు యానిమేషన్ మధ్య జీవితం కంటే పెద్దది ఒక విజువల్ ట్రీట్. ఇది మన చరిత్ర, మన మూలాలు మరియు విలువలను చూడగలిగే పిల్లలను కూడా ఆకర్షించగలదు. ఇది జీవితంలో బలమైన లక్ష్యం వైపు దృష్టి పెట్టడం ద్వారా అహంకారం, ధైర్యం, పోరాడే మరియు జయించగల సామర్థ్యాన్ని వర్ణిస్తుంది. ఈ యుగంలో మనం కోల్పోతున్న బలమైన బంధం మరియు భావోద్వేగ అనుసంధానం ద్వారా ఇది మనల్ని కదిలిస్తుంది. స్నేహం, సోదరభావం, తల్లి మరియు బిడ్డ, వివాహం, సమాజ బంధం మరియు దేశం పట్ల ప్రేమ. సినిమా అంటే కేవలం వినోదాత్మకంగానే కాకుండా కథ ద్వారా మానవ సంబంధాలలో విలువలను పెంపొందించేదిగా ఉంటుంది.

**ఈ మైలురాయిని చేరుకున్నందుకు చంద్రబోస్ మరియు కీరవాణిలకు అభినందనలు.**

**రాజమౌళి & RRR టీమ్‌కి అభినందనలు.**

**చివరగా మనందరికి అభినందనలు......!!!**

***- వందనా ఆదివిష్ణు***



# ఆలంబన క్షేత్రం

## డా. కనక రాజు విరాళాలు

1) శ్రీకాకుళం పట్టణంలో బాపూజీ కళామందిరంలో జరిగిన ఒక కార్యక్రమంలో శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య వారికి ఒక సంవత్సరం సభ్యత్వ విరాళంగా రూ 4800/- (నెలకి రూ 400/-) అందించారు మన శిష్టకరణం ప్రముఖులు, శ్రీకాకుళం వాస్తవ్యులు డా. ఆరికతోట కనకరాజు గత ఐదు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఈ విధంగా అందజేస్తున్నందుకు అభినందనలు.

2) ఎచ్చెర్ల శ్రీకాకుళం జిల్లా లో కల డా. అంబెడ్కర్ సెమినార్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ కు రూ. 5000/- వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా విరాళం అందచేశారు. ఈ సంస్థ 2004 లో ఏర్పడి 26 జిల్లాలో పేదలకు, నిరాశ్రయుల కు సేవ చేస్తుంది.

3) శ్రీకాకుళంపట్టణంలోని శ్రీశ్రీశ్రీ సత్యసాయి పెద్దమందిరం కన్వీనరు శ్రీ నాగభూషణం మాస్టర్, కోఆర్డినేటర్ మరియు సత్యసాయి భక్తుల సమక్షంలో రూ.5000/- విరాళంగా అందజేశారు. మన శిష్టకరణం దాత, శ్రీకాకుళం ప్రభాకర్ కాలనీ వాస్తవ్యులు, నైర అగ్రికల్చరల్ కాలేజీ రిటైర్డు ప్రొఫెసరు డా. ఆరికతోట కనకరాజు మరియు డా. ఉమా దంపతులు. ఈ విరాళాన్ని మందిరంలోనే ఉండి పదవతరగతి, ఇంటర్మీడియట్ చదువుకుంటున్న దీనజనోద్ధరణ విద్యార్థుల మార్చి 2023లో జరిగే పరీక్ష ఫీజులు చెల్లించుటకు వినియోగిస్తారని తెలిపారు. ఈ విద్యార్థులు పరీక్షలలో మంచిమార్కులతో పాసవాలని కోరారు. వీరికి అభినందనలు.

4) మహాత్మా జ్యోతి పూలే AP BC బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, హ్యాతీనగర్, శ్రీకాకుళంలోని 10వ విద్యార్థులకు రూ.3000 విలువైన పరీక్షా సామగ్రి ప్యాడ్, స్కేల్, పెన్సిల్, ఎరేజర్, మెండర్ (ఆరు వస్తువులు) పంపిణీ చేయబడింది. 2022-2023 సంవత్సరానికి ఏప్రిల్ 2023 పరీక్షకు సుమారు 29 మంది విద్యార్థులు హాజరయ్యారు మరియు విద్యార్థులందరికీ మెటీరియల్ని పంపిణీ చేశారు. పరీక్ష ఫీజు చెల్లింపు మరియు పరీక్ష సామగ్రి పంపిణీ ప్రక్రియ 3 సంవత్సరాల నుండి కొనసాగుతోంది. ఉపాధ్యాయ సిబ్బంది అంకితభావం కారణంగా పాఠశాల ప్రతి సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణత సాధించింది డా. ఆరికతోటట కనకరాజు కి లేఖ అభినందనలు.








## "ది న్యూ ఫ్రెండ్స్ ఆఫ్ ద ఎర్త్" సేవాకార్యక్రమం

శ్రీకాకుళం పట్టణంలోని కలెక్టరు బంగ్లా దరి జరిగిన కార్యక్రమంలో 'ది న్యూ ఫ్రెండ్స్ ఆఫ్ ద ఎర్త్' యన్ జి ఓ సంస్థ 25 వ వార్షికోత్సవసందర్భంగా వ్యవస్థాపకులు, మన డా. బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్ ఆధ్వర్యంలో 30 మంది వృద్ధులకు స్టీలు ప్లేటులు, దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు.

శ్రీకాకుళం మునిసిపల్ కమిషనర్ చల్లా ఓబులేసుగారు ముఖ్యఅతిథిగా హాజరయిన ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంఘ నాయకులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, రెడ్ క్రాస్ ఛైర్మన్ శ్రీ పోలుమహంతి జగన్మోహనరావుగారు, శిష్టకరణ కార్పేరేషన్ డైరెక్టరు సదాశివుని కృష్ణ, శ్రీమతి డా. వినీలాబాయి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## 'మనవాళ్ళకు మన సాయం' పార్వతీపురం వాట్సప్ గ్రూపు

'మనవాళ్ళకు మన సాయం' వాట్సప్ గ్రూపును శిష్టకరణ బంధువులు ఎవరయినా ఆపదలో వుండి అత్యవసరంగా సహాయం అవసరమైనపుడు వెంటనే ఎంతో కొంత ఆర్థిక తోడ్పాటును అందించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా వుండడమే లక్ష్యంగా ఏర్పాటు చేయబడింది.

సేవా కార్యక్రమాలలో ఆసక్తి కలవారూ, ఉదారంగా స్పందించే మనస్తత్వం వున్న వ్యక్తులను మాత్రమే ఇందులో సభ్యులుగా చేర్చుకుంటున్నాము. ఆర్థిక సహాయం అందించడం పూర్తిగా స్వచ్ఛందం. ఎవరు ఎప్పుడయినా తమ విరాళాన్ని అందించవచ్చు. అది ఆ వ్యక్తుల లేదా వారి కుటుంబ సభ్యుల జన్మదినం కావచ్చు. వివాహ వార్షికోత్సవం కావచ్చు. విద్య లేదా ఉద్యోగాలలో విజయం సాధించిన సందర్భం కావచ్చు. లేదా స్వర్గస్థులయిన తమ పెద్దల వర్ధంతులు కావచ్చు. సందర్భం ఏదయినా సరే, ఆ పేరుతో మన కులంలో ఆర్థిక చేయూత అవసరమైనవారికి ఎంతో కొంత విరాళాన్ని గ్రూపులో ప్రకటించవచ్చు. ఇందులో వీలయినంత ఎక్కువ మందిని భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో గరిష్ఠంగా కేవలం రెండు వందల రూపాయలను మాత్రమే విరాళంగా స్వీకరించే నియమం గత నెల రోజుల క్రితం వరకూ వుండేది. అయితే గ్రూపులో మెజారిటీ సభ్యుల సూచన మేరకు ఈమధ్య గరిష్ఠ పరిమితిని తొలగించాము. వసూలయిన మొత్తాలకు సంబంధించిన జమలూ, ఖర్చులూ అన్నీ వాట్సప్ గ్రూపులోనే ఎప్పటికప్పుడు వెల్లడి చేస్తూ దీనిని పారదర్శకంగా నిర్వహిస్తున్నాము.

ఇలా చేయడం వల్ల మనం ఎవ్వరికీ అడక్కుండానే అవసరమైన వారికి వెనువెంటనే సహాయం అందించడానికి సాధ్యం అవుతున్నది. మన బంధువులలో ఎవరికయినా సహాయం అవసరం వుందని గ్రూపులో ప్రకటించడమే తడవుగా సభ్యులలో ఎక్కువ మంది పెద్ద మనసుతో స్పందిస్తూ వుండడంతో గ్రూపు లక్ష్యం దిశగా అడుగులు ముందుకు వేస్తున్నది.

ఈ గ్రూపు ద్వారా జరుగుతున్న ప్రతీ సహాయ కార్యక్రమానికీ శ్రీ బెలగాం జయప్రకాశ్ నారాయణ్ (జయబాబు) గారు ఇతోధికంగా సహాయ సహకారాలు అందిస్తూ మాకు ఎంతో ఉత్తేజాన్ని అందిస్తున్నారు.

ప్రస్తుతానికి ఈ గ్రూపు పార్వతీపురం పట్టణ పరిధిలో మాత్రమే సహాయ కార్యక్రమాలు చేస్తున్నది. ఇది మరింత ముందుకు సాగాలనీ మరెంతో మందికి ఉపయోగపడాలని కోరుకుంటున్నాము.

ఎవరైనా సహాయం పంపదలచినవారు శ్రీ పక్కి రవీందర్, పార్వతీపురం (94403-64486) కు సంప్రదించగలరు.

*- జె.వి. చంద్రబాబు .*

## 'మనవాళ్ళకు మన సాయం' సభ్యుల తక్షణ సాయం

స్వర్గస్థులయిన బెహరా లక్ష్మి గారి కుటుంబానికి 'మనవాళ్ళకు మన సాయం' సభ్యులందరూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, పిలుపునిచ్చిన వెంటనే ఆమె కుటుంబానికి ఆర్థిక ఆసరాను అందించడానికి ముందుకు వచ్చిన మన బంధువులందరికీ ధన్యవాదములు.

విషయం తెలిసిన వెంటనే ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం కార్యదర్శి శ్రీ బెలగాం జయప్రకాశ్ నారాయణ్ (జయబాబు) గారు బెహరా లక్ష్మి గారి అంత్యక్రియల కోసం అక్కడికక్కడే రూ.3000/ అక్షరాలా మూడువేల రూపాయలను వారి కుటుంబానికి నేరుగా అందజేశారు.

'మనవాళ్ళకు మన సాయం' గ్రూపునకు సహాయాన్ని ఇప్పటికే పలువురు తమ సహాయాన్ని రూ 6,500-/ ఫోన్ పే ద్వారా అందజేశారు. ఇంకనూ తమ సహాయాన్ని పంపిస్తూ వున్నారు.

ఇంకను స్పందించదలచిన వారుశ్రీ పక్కి రవీందర్ 9440364486 నంబరుకు ఫోన్ పే చేయవచ్చు.



# ఆలంబన క్షేత్రం

## జయప్రదంగా ముగిసిన 18వ కార్యక్రమం - శిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్

విశాఖపట్నంలోని శ్రీ కంతిమంచి నాగభూషణం వైద్య ఖర్చుల కోసం సిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ఆర్ధిక సహాయం సేకరించింది.

శ్రీ పక్కి ఉమామహేశ్వరరావు దాతల పేర్లను, మొత్తం 51,329/- ఆర్ధిక సహాయాన్ని ప్రకటించారు. ఇందులో 10 -02 -2023 న 5000 /- ను విశాఖపట్నం కెజిహెచ్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం ఇవ్వగా, మరో రూ.5వేలు శ్రీ పక్కి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో అందజేశారు. ఈవెంట్ ముగింపు కార్యక్రమం విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నందు సెంట్రల్ పార్కులో బృంద సభ్యులు శ్రీ డొంకాడ అనంత్ ప్రసాద్, శ్రీ భాసురి శ్రీనివాసరావు, శ్రీ మంత్రి రవి మరియు శ్రీ పక్కి శేఖర్ ల మార్గదర్శకత్వంలో జరిగింది. మిగిలిన అమౌంట్ 41, 329 /- ను ప్రతి నెల మొదటి అదివారం 5000 /- చొప్పున శ్రీ కంటిమహంతి నాగ భూషణం గారి కుటుంబానికి ఇవ్వడం జరుగుతుంది. ఈలోపు శ్రీమతి గాయత్రి గారికి ఎక్కడయినా ఉపాధి పొందేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక్కడితో ఈ 18 సేవా కార్యక్రమాన్ని ముగించడమయినది.



## పదవ తరగతి ఎగ్జామినేషన్ కిట్

శిష్టకరణం కుటుంబంలోని ఉన్న పిల్లలు ఎవరైనా ఏప్రిల్ మూడో తేదీ నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలు రాస్తున్నట్లయితే వారికి పరీక్ష రాసేందుకు ఉపయోగపడే ఎగ్జామినేషన్ కిట్ అందించబడును.

(ఒక రైటింగ్ ప్లాంక్, రెండు పెన్నులు, ఒక పెన్సిల్, ఒక స్కేల్, ఒక ఎరేజర్, ఒక షార్ప్నర్ ఇవన్నీ పెట్టుకోవడానికి ఒక పౌచ్ ఇవ్వబడును.)

మీ పిల్లల యొక్క హాల్ టికెట్ మా వాట్సాప్ నెంబర్ కి పంపించ గలరని శిష్టకరణ యువత శ్రీ మానాపురం సురేష్ తెలియచేసారు.


అల్లూరి జిల్లా , అనకాపల్లి జిల్లా
శిష్టకరణ యువత సేవలు ప్రశంసనీయం!

## శిష్టకరణంలిఫ్టింగ్ హేండ్స్ వారి నాలుగవ ఈవెంట్

"శిష్టకరణం లిఫ్టింగ్ హాండ్స్" గ్రూపు నాలుగో ఈవెంట్ కార్యక్రమం, విజయనగరం పట్టణంలో, దాసన్నపేట వెల్లే రూట్లో, అయ్యకోనేరు గట్టు దగ్గర ఉన్న, మా బంధువైన బగ్గాం రాజేష్ గారికి, అనారోగ్యం కారణంగా, ఆపదలో ఆదుకోవాలనే ఉద్దేశంతో, వారికి లిఫ్టింగ్ హాండ్స్ గ్రూప్ తరపునుంచి, వారి ఇంటి వద్దకు వెళ్లి రూ. 37,000/- రూపాయలు, నగదు రూపంలో, మా గ్రూప్ సభ్యులైన, సర్వశ్రీ త్యాడ ప్రసాద్, ఏ.ఆర్.కె రావు , పి.వి.ఆర్.మూర్తి , డొంకాడ జయశంకర్ , బగ్గాం జోగారావు , రేగ అనిల్, గండ్రేటి లక్ష్మి, వెంకటరమణమూర్తి సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా సొంత ఖర్చులతో శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు నుంచి, మరియు విజయనగరం పట్టణం & పరిసర ప్రాంతంలో ఉన్న, ఈ కార్యక్రమానికి విచ్చేసిన, మా సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అలాగే 4వ ఈవెంట్ కి ఆర్థికంగా సహకరించిన 37 మంది మా గ్రూప్ సభ్యులకు, మరియు గ్రూపు లో కాని సభ్యులైన ఇద్దరు బంధువులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.






లిఫ్టింగ్ హేండ్స్ గ్రూపుసభ్యులకు అభినందనలు.

*-పట్నాయకుని సంజుక్త ప్రసాద్ మరియు త్యాడా ప్రసాద్.*



## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN
PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg (Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939


## శిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్ 19 వ సేవా కార్యక్రమం - దాతల కు అభ్యర్ధన

శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస, కృష్ణా పురం వాస్తవ్యులు శ్రీమతి కరకవలస శోభా దేవి, వయస్సు 53, గారు గ్లియో బ్లాస్మా బ్రెయిన్ కేన్సర్ తో బాధ పడుతున్నారు. వీరికి కేమో థెరపీ చికిత్స నిమిత్తం Bevasizumab - 500 mg అనే ఇంజక్షన్ ప్రతి 21 రోజులకొకసారి చేయించాల్సి ఉంది ప్రస్తుతం ఈ ఇంజక్షన్ ఆరోగ్య శ్రీ లో అందుబాటులో లేనందున సహాయం కోసం మన శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ గ్రూపు ని ఆశ్రయించారు. ఇంజక్షన్ ధర రూ 68,000/-.

మనమంతా తలా ఒక చేయి వేసి, సహాయం చేస్తే, ఒక తల్లికి ఆరోగ్యం చేకూర్చే వాళ్ళం అవుతాం. సహాయం చెయ్యదలిచేవాళ్ళు ఎప్పటిలానే ఉమా మహేశ్వరరావు పక్కి ఫోన్ పే ఆర్ గూగుల్ పే నెంబర్ 9392234863 కి చేస్తారని ఆశిస్తూ ..అడ్మిన్స్

# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## డా. భీమారావు చే "లేఖ" బృంద అభినందన సమావేశం



ఒడిశా శిష్టకరణం సంఘం అధ్యక్షులు భువనేశ్వర్ కు చెందిన శ్రీమతి మరియు శ్రీ డాక్టర్ ఆర్ భీమారావు ఇటీవల హైదరాబాద్ వచ్చారు. శిష్టకరణ లేఖ మాసపత్రిక గ్లోబల్ డిజిటల్ మ్యాగజైన్ 28 ఎడిషన్లను తీసుకురావడంలో వారు చేస్తున్న కృషిని అభినందించడానికి హైదరాబాద్ లో ఉన్న యువ శిష్టకరణం లేఖ బృందంలోని ముఖ్యులను ఆయన విందు సమావేశానికి ఆహ్వానించారు. స్థాపక ప్రచురణకర్త శ్రీ శేఖరమంత్రి నరహరినాథ్, ముఖ్య సంపాదకులు శ్రీ జన్నుమహంతి వెంకట చంద్రబాబు, మరియు సహ సంపాదకులు శ్రీ మంత్రి నరసింహారావు ఈ విందులో పాల్గొన్నారు. శ్రీ డి.వి. రమణ మూర్తి (శరత్కవి) - వైస్ ప్రెసిడెంట్ మరియు శ్రీ.బర్లి విజయ కుమార్, అడ్మిన్ సెక్రటరీ, అఖిల భారత శిష్టకరణం అసోసియేషన్ నుండి తరపున హాజరయ్యారు. అంతేకాక చాల విలువైన విషయాలు, తమ అనుభవాలను శ్రీ భీమారావు మరియు శ్రీ శరత్కవి లేఖ టీం కి అందించారు. ఏ. ఐ. ఎస్. కె. ఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ దశమంత్రి నరేష్ పట్నాయక్ కూడా ఈ డిన్నర్ మీట్ లో పాల్గొని. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆహ్వానితులు శ్రీ & శ్రీమతి డాక్టర్ భీమారావును శాలువా, జ్ఞాపికతో సత్కరించారు.

అంతకు ముందు శ్రీమతి మరియు డాక్టర్ భీమారావు, ఏ. ఐ. ఎస్. కె. ఏ అధ్యక్షులు శ్రీ డి.వి.కృష్ణారావు శిష్టకరణం మరియు ఎస్. డబల్యూ. ఏ అధ్యక్షులు శ్రీమతి రమా కృష్ణారావులను కూడా కలుసుకున్నారు.










## తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జాతీయ సాహిత్య సంబరాలకు ఆహ్వానం

*తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జాతీయ సాహిత్య సంబరాలకు ఆహ్వానం

*ఏప్రిల్ 30వ తేదిన జాతీయ కవి సమ్మేళనం

*కవులకు పురస్కారాలు -కవితా సంకలనం పుస్తకావిష్కరణ

తెలుగు వెలుగు సాహిత్య వేదిక, ఎస్ వీ ఫౌండేషన్ సంయుక్తంగా జాతీయ స్థాయిలో సాహిత్య సంబరాలను నిర్వహించేందుకు కార్యాచరణ రూపకల్పన జరుగుతోంది. ఏప్రిల్ 30వ తేదిన హైదరాబాద్ శివార్లలోని పటాన్ చెరు నియోజకవర్గంలో జాతీయ సాహిత్య సంబరాలను నిర్వహించాలని నిర్ణయించాము. తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షులు శ్రీ పక్కి ఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి, గౌరవ సలహాదారులు కిలపర్తి దాలి నాయుడు మాస్టారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మీసాల చిన గౌరి నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బి హెచ్ వి రమాదేవి, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నవనీత రవీందర్, జాతీయ స్థాయి ప్రతినిధులు గంటా మనోహర్ రెడ్డి, పిళ్ళా వెంకట రమణ మూర్తి, లంకా వెంకటస్వామి డాక్టర్ గౌరవరాజు సతీశ్ కుమార్, మేడిశెట్టి యోగేశ్వరరావు, ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్,కొళ్ళూరు యామిని, చొప్పదండి రాధా, డాక్టర్ బేత శారద దేవి, కార్యవర్గ సభ్యుల సహాయ, సహకారాలతో జాతీయ సాహిత్య సంబరాలకు రంగం సిద్ధమైంది. లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలను, సామాజిక రంగాల్లో సేవచేస్తున్న వారిని, ముఖ్యులైన రాజకీయ నేతలను ఈ కార్యక్రమానికి ఆహ్వానించటం జరుగుతుంది. ఇందులో భాగంగా ఉగాది జాతీయ సాహితీ సంబరాలను జాతీయ సాహిత్య సంబరాలుగా మనం నిర్వహించుకోబోతున్నామని తెలుపుటకు సంతోషంగా ఉంది. ఎందుకంటే... ఈ కార్యక్రమానికి మన తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని ప్రధాన రాష్ట్రాల నుంచి కవులు, రచయితలు, సాహితీ వేత్తలు పాల్గొననున్నారు. ముఖ్యంగా ఇటీవలే నిర్వహించిన కవితల పోటీలలో దాదాపు 300మంది కవులు గ్రూపులోనికి ప్రవేశించగా అందులో దాదాపు 295మందికి పైగా కవులు తమ కవితలను పంపించారు. వారిలో నియమ నిబంధనలు పాటించిన 180 కవితలను తీసుకుని వాటిని న్యాయ నిర్ణేతల పరిశీలనకు పంపడం జరిగింది. ఒకవైపు కవితా పోటీలలో విజేతగా నిలిచిన 116 మంది కవులకు పురస్కారాలు, సంకలనం పుస్తకావిష్కరణకు ఏర్పాట్లు శర వేగంగా జరుగుతున్నాయి. వేదిక ఖరారైందని తెలుపుటకు సంతోషంగా ఉంది. ముఖ్య అతిథులను ఆహ్వానించే పనిలో ఉన్నాం. ఏప్రియల్ తొలి వారంలో ఆహ్వాన పత్రికను గ్రూపులో పోస్ట్ చేస్తాము. కవితలు వ్రాసిన కవులందరికీ ఘనంగా సన్మానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అలాగే విజేతలకు పురస్కారాలు బిరుదు ప్రదానం చేస్తున్నాం. విజేతలను వేదికపై నే ప్రకటిస్తాం. అందరికీ భోజన సౌకర్యం కల్పిస్తున్నాం. కార్యక్రమం ఏప్రిల్ 30వ తేదిన ఖరారు చేయటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులకు కూడా ఆహ్వానం పలుకుతున్నాం. కార్యక్రమ వివరాలను ఎప్పటికప్పుడు మీకు వెల్లడిస్తాం మీరందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందరికీ సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాము.

*- మోటూరి నారాయణరావు*
*హైదరాబాద్*
*జాతీయ ప్రధాన కార్యదర్శి -తెలుగు వెలుగు సాహిత్య వేదిక*



పక్కి మూర్తి



మోటూరి నారాయణరావు

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## వివిధ ఉగాది పురస్కారాల్లో శిష్టకరణాలు

రాజాం రచయితల వేదిక సభ్యులు, కొత్తవలస ఎంపియుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుదమ తిరుమలరావు, ఉగాది సత్కారం పొందారు. శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంధాలయంలో, ఈవేమన కవితా నిలయం ఆధ్వర్యంలో శోభకృతు ఉగాది సత్కారానికి తిరుమలరావు ఎంపికైనారు. జ్ఞాపిక, ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు.





చెన్నైమహానగరంలో తెలుగువెలుగుసంక్షేమసంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన శోభకృత్ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవంలో గౌరవ పురస్కారాన్ని అందుకున్న పార్వతీపురానికి చెందిన మన శిష్టకరణ ప్రముఖ బాలసాహితీవేత్త శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు .



19వ తేదీన బెంగళూరులో ఉగాది పురస్కార ఆహ్వానం కర్ణాటక తెలుగు రచయితల సమఖ్య చే శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు కు పిలుపు.

స్నేహకళా సాహితి నిర్వహించిన ఉగాది కవిసమ్మేళనానికి ముఖ్య అతిధిగా హాజరయిన శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు ప్రసంగం.

సీతమ్మ దార శిష్టకరణ సంఘం ఉగాది పంచాంగ శ్రవణం విశాఖపట్నంలో గల సీతమ్మదార శిష్టకరణ సంఘం ప్రతీ ఏడాది నిర్వహించే పంచాంగశ్రవణం పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం సీతమ్మదార దరి, ఇన్ కంటాక్స్ ఆఫీస్ ఎదురుగ ఉండే మయూర ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. పలువురి ఆహుతులను ఆకట్టుకున్న ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా విచ్చేసిన... అల్లెన రమేష్ గారు, నర్సిపురం మాధవరావు గారితో పాటు జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు గొడబ ప్రభాకర్ దాస్ గారు, ప్రధాన కార్యదర్శి బలివాడ హరిబాబు గారు,.. మరియు సీతమ్మధార సంఘం పెద్దలు పాల్గొన్నారు.



కూర్మన్నపాలెం శిష్టకరణాల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రముఖ పంచాంగ కర్త వి నారాయణమూర్తి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు ఈ సందర్భంగా పేదలకు వృద్ధులకు దుస్తులు దుప్పట్లు స్వీట్లు పంపిణీ చేశారు. దీంతో పేదలు ఎంతో ఆనందంగా అసోసియేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి డి. సత్యరావు, అధ్యక్షుడు గంగవరం గోపి, ప్రతినిధులు పాల్గొన్నారు.





ఎండాడ శిష్టకరణం సేవా సంఘం, బ్రాంచ్ కార్యవర్గ కమిటీ సభ్యుల టీం. మన శిష్టకరణ కులములో ఉన్న పేదవారికి ఉగాది కానుకలు (నిత్యవసర సరుకులు) పంపిణీ కార్యక్రమం జరిగినది.



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వారి ఉగాది పండుగ వేడుకలు ఈరోజు ఏయు లోని అంబేద్కర్ అసెంబ్లీ హాల్లో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వచ్చిన ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి గారితో కలిసిన సందర్భం లోనిది.అతిథులందరికీ పంచాంగం మరియు బట్టలు పంచిపెట్టబడ్డాయి. కార్యక్రమం నిర్వాహకులు శ్రీ పోతుమహంతి నారాయన్.




ఉగాది, తెలుగు సంవత్సరాది రోజున 400 మందికి అన్నదానం నిర్వహించిన శ్రీ అవిలాల శ్రీధర్ ,ఏఎస్ ఫౌండేషన్. అవిలాల శ్రీ పిల్లారేశ్వర స్వామి ఆలయం నందు ఆహారం తయారు చేసి ఆర్ముగం పిళ్ళై గారి ఆత్మ శాంతి కోసం స్వామివారికి పూజ నిర్వహించి నైవేద్యం సమర్పించి ఆ తరువాత రుయా హాస్పిటల్ గేటు ముందర ఉన్న పేషంట్స్ మరియు పేషెంట్ అటెండర్స్కు మరియు పేదవారికి అన్నదాన వితరణ చేశారు, మరల ఆ దేవదేవుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత అలిపిరి వద్ద కూడా అన్నదానం నిర్వహించారు.

విశాఖపట్నానికి చెందిన మన శిష్టకరణ ప్రముఖ సాహితీవేత్త,కవి శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు అధ్యక్షులుగా ఉన్న సహృదయసాహితి సంస్థ వారి ఆధ్వర్యంలో శోభకృత్ నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం, పంచాంగశ్రవణం ఘనంగా జరిగింది...ఈ కార్యక్రమంలో



అటు లబ్దప్రతిష్టులైన కవులు అలాగే యువకవులు కూడా తమ అద్భుతమైన కవితలను కరతాళధ్వనులమధ్య చదివి వినిపించారు...అంతా తానై ముఖ్యభూమిక వహించి ఈ కార్యక్రమం జయప్రదంగా నిర్వహించినందుకు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారికి అభినందనలు తెలియజేద్దాం..వీరు సాహితీరంగంలో సాధించిన విజయాలు, ఆ రంగానికి చేస్తున్న సేవలు మన శిష్టకరణాలకెంతో గర్వకారణం.



విజయవాడనగరంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం లో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథి, బిజేపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు రాజు గారి చేతులమీదుగా ఉగాది పురస్కారం అందుకుంటున్న విజయవాడ ఎన్టీఆర్ జిల్లా ఓబీసీ జిల్లా అధ్యక్షులు, మనశిష్టకరణ రాజకీయవేత్త, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం ప్రధమఉపాధ్యక్షులు, కృష్ణాజిల్లా శిష్టకరణసంఘం జనరల్ సెక్రటరీ అయిన శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ .



శిష్టకరణం యువత ఉగాది పురస్కారాలు అనే కార్యక్రమాన్ని ఉత్తరాంధ్రలో ఉన్న 30 మంది శిష్టకరణం కుల బంధువులకు ఉగాది పురస్కారాలు ఇచ్చి ఒక జ్ఞాపికను ఇచ్చి సాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ శిష్టకరణం సినిమా దర్శకుడు ఎస్ ఎస్ పి శ్రీ సదాశివుని శ్రీనివాస్ పట్నాయక్ గారి చేతుల మీదుగా సన్మాన గ్రహీతలకు సన్మానం చేయించారు సన్మానం అందుకున్న వారిలో విజనగరం నాకు చెందిన ప్రముఖ విద్యావేత్త సంఘ సేవకులు అనేకమంది విద్యార్థులకు స్కూలు మరియు పరీక్ష ఫీజు నోటు పుస్తకాలు టెస్ట్ పుస్తకాలు అందజేసిన పట్నాయకుని లాలా లజపతిరాయ్, శిష్టకరణం కార్పొరేషన్ డైరెక్టర్ కుప్పిలి వెంకటరమణమూర్తి గారు, ప్రముఖ మహిళ జర్నలిస్టు డబ్బేరు మాణిక్యాంబ అంతర్జాతీయ కూచిపూడి గురువు శ్రీ పక్కి అరుణ్ సాయి పట్నాయక్, ప్రముఖ కవి రచయిత సహజ కవి డాక్టర్ డబ్బీరు శ్రీకాంత్ ప్రముఖ సంఘ సేవకులు లోచర్ల సాయి దివాకర్, ఆర్గానిక్ పంటలు మీద రీసెర్చ్ మరియు ప్రోత్సహించేస్తున్నటువంటి శ్రీ మరడం రవికాంత్ గారికి ప్రముఖ ఛానల్ రిపోర్టర్ శ్రీ శేఖర్ మంత్రి జగదీష్ కుమార్ కు ఈ విధంగా 30 మంది శిష్టకరణం ప్రముఖులకు ఉగాది పురస్కారాలు ఇచ్చి సత్కరించింది శిష్టreకరణం యువతఈ

## శరవేగంగా శ్రీకాకుళం శిష్టకరణ సామాజిక భవన నిర్మాణం

*శ్రీకాకుళంజిల్లాకేంద్రంలోని ఉమెన్స్ కాలేజీ వెనుక గల పట్టణ శిష్టకరణ సంఘం పేరుతో వున్న 10 సెంట్ల స్థలం లో మన సామాజిక భవన నిర్మాణం వివిధ రూపాల్లో సేకరించిన నిధులతో పలువురు శిష్టకరణ సంఘ ప్రముఖుల సూచనలు, సహకారాలతో శరవేగంగా సాగుతుంది.



*గ్రౌండ్ ఫ్లోర్, స్లాబ్, గోడలు, గదుల నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయి.

* రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు శ్రీ , శ్రీ బలివాడ మల్లేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డబ్బిరు శ్రీనివాసరావు (వాసు), జిల్లా కోశాధికారి శ్రీ ఉరిటి కిరణ్, పట్టణ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు శ్రీ బెహరా రామచంద్ర రావు, శ్రీ ఆర్వీఎన్ శర్మ, కోశాధికారి శ్రీ కళ్లేపల్లి వెంకటేశ్వర రావు, సహాధ్యక్షులు గోకుల్ విజయ్, ఉపాధ్యక్షులు శ్రీ పెదపెంకి శ్రీరామ్ కుమార్, కుప్పిలి కృష్ణమూర్తి, పీ వి యస్.మధుసూదనరావు, ఎస్. వి.డి. మురళి, ఆరికితోట కనకరాజు , సుందరగారి సంజీవరావు, డబ్బీరు వెంకటరావు, బెహరా షణ్ముఖ రావు, నౌపడ సుధాకర్, Dr. శ్రీనివాస్ పట్నాయక్, ఉరిటి చిట్టిదాస్, అల్లిన రాధాకృష్ణ, పి. రవీంద్ర కుమార్ తదతరుల నిరంతర పర్యవేక్షణలో కొనసాగుతున్న ఈ నిర్మాణ ప్రక్రియలో ప్రస్తుతం ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుంది.

* మెట్లు, లెట్రిన్ ట్యాంక్ నిర్మాణాలు, ఎలక్ట్రిఫికేషన్, ప్లంబింగ్, ఫ్లోరింగ్, గేట్లు తదితర పనులతోపాటు రంగులు వేయడం ఇంకా పూర్తి కావలసి వుంది.

* ఈమేరకు విషయాన్ని గ్రహిస్తూ సమయాన్నీ కేటాయించి ఒకసారి అసంపూర్ణంగా వున్న మన సామాజిక భవన నిర్మాణంను సందర్శించాలని శిష్ఠకరణ సన్నిహితులకు విజ్ఞప్తి చేస్తున్నాము. అదేవిధంగా విరాళాలు తదితర సహకాన్ని అందించాలని కోరుతున్నాము.

విరాళాలు అందించదలచినవారు:
పట్టణ అధ్యక్షుడు శ్రీ బెహరా రామచంద్రరావు లేదా ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్వియెన్ శర్మ ను సంప్రదించగలరు.

***-ఇట్లు, శిష్టకరణ సామాజిక భవన అభివృద్ధి కమిటీ, శ్రీకాకుళం***

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## "నమోస్తు నారీ"




శిష్టకరణం యువత ప్రారంభించి మూడు సంవత్సరాల సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం రస్కరించుకొని "నమోస్తు నారి" పేరుతో విశిష్ట మహిళా పురస్కారాలను మన కులంలో పుట్టి విభిన్న రంగాలలో సేవ చేస్తున్నటువంటి 21 మంది మహిళలను నగరంలోని మర్రిపాలెం ఆర్ అండ్ బి జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో సాయంత్రం నాలుగు గంటల నుండి శ్రీ పక్కి అరుణ్ సాయి పట్నాయక్ గవస్ కె ఎస్ కూచిపూడి విద్యార్థుల నృత్య పథకములతో కార్యక్రమం ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా రిటైర్డ్ జడ్జి అయిన శ్రీ గంట అప్పలనాయుడు మరియు స్టీల్ ప్లాంట్ యూనియన్ లీడర్ జనరల్ సెక్రెటరీ శ్రీ డి ఆదినారాయణ రావు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.

ప్రముఖ గైనకాలజిస్ట్ డాబెహర హాస్పిటల్స్ ముఖ్య వైద్యాధికారిని శ్రీమతి ఎస్విఎల్ ప్రావిణ్య ని ఆమె వృత్తికరీత్యా సాధించిన గోల్డ్ మెడల్స్ మన యువతకు ఆదర్శం [illegible] సభా సదులను కట్టిపడేసింది. ప్రముఖ వరల్డ్ [illegible] అండ్ ఫేషియల్ సర్జన్ శ్రీమతి మరుపల్లి కవితా పట్నాయక్ ఆమె సోదరి చిరంజీవి మరు పల్లి హారికా పట్నాయక్ జీవీఎంసీలో మెడికల్ ఆఫీసర్ శ్రీమతి చౌదరి సంధ్య ఏపీ శిష్టకరణం కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి పోతు మహంతి నాగమణి, ఏబీఎన్ కాలేజీ తెలుగు అధ్యాపకురాలు శ్రీమతి డబ్బీరు గాయత్రి ,శ్రీమతి బలివాడ బిందు రాణి , శ్రీమతి గర్భం సంధ్యారాణి,, ఇలా 21 మంది శిష్టకరణం మహిళలకు సన్మానం చేశారు. మరియు శ్రీమతి డబ్బేరు వసంత లక్, ప్రముఖ సంఘ సేవకురాలుగా ఎన్జీవో ఆర్గనైజేషన అధినేత్రి శ్రీమతి కీర్తి పట్నాయక్ , గీతం యూనివర్సిటీలో అడ్మిన్ శ్రీమతి ప్రతాపరావు సంకీర్తన మరియు శ్రీమతి సదాశివుని సౌమ్య పాల్గొన్నారు.

## విశాఖ శిష్టకరణ సేవా సంఘం, కంచరపాలెం ఆత్మీయ మ్మేళనం

విశాఖ శిష్టకరణ సేవా సంఘం, కంచరపాలెం, నిర్వహించే ప్రతీ ఏడాది మహిళా దినోత్సవం, మరియు ఉగాది పండగ కార్యక్రమంలో భాగంగా కార్యవర్గం ఈ రోజు 19-3-2023సాయంత్రం 4గం.కు సమావేశమై శిష్టకరణమెగా వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేయుటకు కార్యవర్గం తీర్మానించడం అదీ 2-4-2023 నాడు నిర్వహించాలని నిశ్చయించడం జరిగినది..సభ్యులను సేవా కార్యక్రమాల్లో భాగంగాప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఉత్సహాన్ని పెంపొందించి.మహిళలు-మహారాణులకు తాంబూలాదులతో, దుశ్శాలువలతో. సత్కరించి స భ్యులు ఒకరికొకరు గౌరవించి.. అభినందించిరి.





## శిష్టకరణ అభ్యున్నతికి కృషి చేస్తా: వైవీ సుబ్బారెడ్డి

ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన శిష్టకరణాలను అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం విశాఖలో జరిగిన సమా :వేశంలో ఆయన మాట్లాడారు. శిష్టకరణాల్లో ఎంతోమంది విద్యావేత్తలను, రాజకీయ ప్రముఖులను తయారుచేసే గురువులు ఉన్నారని, వారి సేవలను గుర్తించి వారికి సమున్నత స్థానము సంఘంలో కల్పించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.

ఎంపీ ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్దమౌన దీక్ష నిర్వహించి శిష్ట రణాల న్యాయమైన కోరిక అయిన ఓబీసీ సఫలీకృతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీఇచ్చారు. సభకు అధ్యక్షత వహించిన బెహరా భాస్కరరావు మాట్లాడుతూ నిర్లక్ష్యానికి గురవుతున్న శిష్టకరణాలను వైకాపా ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర శిష్టకరణ కార్పొ రేషన్ చైర్‌పర్సన్ అనూష అధ్యక్షులు పోలుమహంతి ఉమామహే శ్వరరావును సత్కరించారు. ఈ సందర్భంగా గత మూడు దశాబ్దాలుగా పోలుమహంతి చేసిన సేవలను కొనియాడారు.

సమావేశంలో అఖిల భారత అధ్యక్షులు శ్రీ డీవీ కృష్ణారావు, సర్వశ్రీ ఎమ్మెల్సీఅభ్యర్థి సుధాకర్, కార్యదర్శి డాక్టర్ బగ్గం శ్రీనివాస్ పట్నాయక్ కృష్ణ, బి.రఘు, ఏఆర్‌కే రావు, జోగారావు, డబ్బీరు శ్రీనివాసరావు, బి. మల్లేశ్వరరావు, ఆర్‌వీఎన్ శర్మ పాల్గొన్నారు.





## నూతన పట్టభద్రుల ఎం.ఎల్.సి.కు శిష్టకరణం వారిచే సన్మానం

విశాఖపట్నం లో ఉత్తరాంధ్ర శిష్ట కరణ బి. సి. సాధికార రాష్ట్ర కన్వీనర్ శ్రీ అక్కుమంత్రి రాజా గారి ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా శిష్ట కరణ బి. సి. సాధికార కన్వీనర్ శ్రీ బలివాడ సత్యారావు గారి అధ్యక్షతన జరిగిన ఒక కార్యక్రమం లో ఇటీవల ఉత్తరాంధ్ర పట్టభద్రుల MLC ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలిచిన శ్రీ వేపాడ చిరంజీవిరావు గారికి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా MLC శ్రీ చిరంజీవి గారు మాట్లాడుతూ తన విజయానికి విశేష కృషి చేసిన శిష్ట కరణ కుటుంబాలకు ధన్యవాదములు తెలియపర్చుతూ వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి OBC సాధనలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గాజువాక అసెంబ్లీ కన్వీనర్ ప్రతాపరావు శ్రీనివాసరావు, బొసంగి తిరుపతి రావు, కరకవలస గౌరీ ప్రసాదరావు, కరకవలస ప్రసాదరావు, M. S. ప్రసాద్, నాగుమంత్రి వెంకటేశ్వరరావు పట్నాయక్, పొట్నూరు ఫణీంద్ర మణిపాత్రుని సత్యనారాయణ, బెహర విజయ, లకనాపురం రమణమూర్తి (ఉమా) PVTరమణారావు, సాలూరు మోహనరావు,గజగంటరావు హరగోపాల్ పాలతేరు బాలా p.v.n మూర్తి జక్కువ గోపీనాథ్ సదాశివుని వేంకటేశ్వరరావు పట్కాయకుని మధు m. తిలక్ n.ఝాన్సీరాణి k.వరలక్ష్మి a r k రావు పి. మహేంద్రనాథ్ P.వెంకట గడ్డెన్న S.శ్రీనువాస్ బి.శ్రీనువాసరావు బి.వి.కె ప్రసాద్ టి.శంకరరావు కె.యన్ .యమ్ కృష్ణారావు బెహర నాగభూషణరావు nsv ప్రసాదరావు బి.వి.నాగభూషణరావు పి.మన్మధరావు తదితరులు.





## ఎండాడ శిష్టకరణ సంఘ ప్రధాన కార్యదర్శి ఎన్నిక

ఎండాడ బ్రాంచ్ మెజారిటీ కమిటీ సభ్యులు నిర్ణయం మేరకు శ్రీ గండ్రేటి శ్రీనివాసరావు ని ఎండాడ బ్రాంచ్ " ప్రధాన కార్యదర్శిగా " నియమించటంజరిగినది. ఈ సందర్భంగా శ్రీ గండ్రేటి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఎండాడ బ్రాంచ్ టీం సభ్యులు సహాయ సహకారాలతో ఫ్యూచర్లో మరెన్నో మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి మరియు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అని, " ప్రధాన కార్యదర్శి గా " అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. * *శ్రీ. గండ్రేటి. శ్రీనివాస రావు కి ఎండాడ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.



# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్



## రాయ్‌పూర్‌లోని బాలాజీ ఆలయ నిర్మాణంలో శిష్టకరణం పాత్ర ఉంది





45 అడుగుల భారీ రాజగోపురం నిర్మాణాన్ని ప్రారంభించడానికి మార్చి 23న రాయ్‌పూర్‌లోని గుడియారిలోని శ్రీ బాలాజీ కళ్యాణ మందిరంలో టీటీడీకి చెందిన వేద్ పురోహిత్ దిశితులు గారి నేతృత్వంలో వేద పండితులు శ్రీ బాలాజీ కల్యాణం నిర్వహించారు.

రాయ్‌పూర్‌లోని గుధియారిలోని శ్రీ బాలాజీ కళ్యాణ్ మందిర్‌లో రాజగోపురం మరియు బాలాజీ కల్యాణం నిర్మాణాన్ని ప్రారంభించిన శుభ సందర్భంగా. ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు పరోపకారి శ్రీ రాజేష్ అగర్వాల్ కూడా బాలాజీని సందర్శించి ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీ బి రమేష్ పట్నాయక్, శ్రీ భాస్కర్ పట్నాయక్ సహా ఎఎఆర్‌లోని పలువురు ప్రముఖులు తమ ఉనికిని చాటుకున్నారు.

## హార్మోనీ మ్యూజికల్ గ్రూప్ వృద్ధులతో కలిసి ‘బడ్ తే కదమ్’ వృద్ధాశ్రమంలో హోలీని జరుపుకుంది

హార్మోనీ మ్యూజికల్ గ్రూప్ వృద్ధులతో కలిసి ‘బద్దే కదమ్’ వృద్ధాశ్రమంలో హోలీని జరుపుకుంది. హార్మోనీ మ్యూజికల్ గ్రూప్ రాయ్‌పూర్ సీనియర్ సిటిజన్‌లతో కలర్‌ఫుల్ హోలీని జరుపుకుంది. ప్రతి సంవత్సరం HMG హోలీ పాటలను అందించింది మరియు రంగురంగుల మరియు పూలతో కూడిన హోలీ ఆట ద్వారా వారు సమాజంలో ఒక ముఖ్యమైన భాగమని తెలియజేశారు. హెచ్ఎంజి అధినేత శ్రీ నగేష్‌రావు మాట్లాడుతూ సమాజం ఉత్సవాల్లో అణగారిన వర్గాలను చేర్చుకోవడం ద్వారా భావి తరాలకి సందేశం ఇవ్వడం అత్యవసరం అన్నారు. అలాంటి ప్రయత్నాలకు మన శిష్టకరణాలు కూడా సహకరిస్తున్నారు.





## రాయ్‌పూర్‌లో మహిళా దినోత్సవం మరియు హోలీ వేడుకలు





TBS రాయ్‌పూర్ ఉపాధ్యాయులు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రంగుల హోలీతో పాటు జరుపుకున్నారు. వారు కొవ్వొత్తులను వెలిగించి, తమ ఉదాత్తమైన వృత్తిలో విలువలు మరియు నైతికతకు కట్టుబడి వారి మనస్సు మరియు ఆత్మను ప్రకాశవంతం చేశారు. ఒకరితో ఒకరు కలర్‌ఫుల్ హోలీ ఆడుతూ వృత్తిపరమైన మరియు వ్యక్తిగత అంశాలలో ఐక్యత మరియు ఏకీభావము ను ప్రదర్శించడం ద్వారా ఈవెంట్ ముగిసింది.

## 'డిజిటల్ ట్విన్' రియల్, వర్చువల్ ప్రపంచాన్ని కలిపే కొత్త టెక్నాలజీ

చాలా మంది పారిశ్రామికవేత్తలకు, 'డిజిటల్ ట్విన్' అనే పదం ఆశ్చర్యం కలిగించదు. ఇది కొత్త ఉత్పత్తులు మరియు ప్రక్రియల అభివృద్ధికి నాల్గవ పారిశ్రామిక విప్లవంలో తదుపరి పెద్ద విషయం.

డిజిటల్ ట్విన్ అనేది భౌతిక వస్తువు యొక్క డిజిటల్ అవతార్ లేదా నిజ-సమయ డేటాను సేకరించడానికి మరియు వస్తువు యొక్క ప్రవర్తనను అనుకరించే ప్రక్రియను సృష్టించే సాంకేతికత. ఈ సాంకేతికత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బ్లాక్‌చెయిన్, మెషిన్ లెర్నింగ్ మరియు బిగ్ డేటా అనలిటిక్స్ వంటి అధునాతన ట్రెండ్‌లను కలిగి ఉంటుంది.

ఇటీవల, చందనా పట్నాయక్ రచించిన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బ్లాగ్‌లో అటువంటి సాంకేతిక కథనం ఒకటి ప్రచురించబడింది. ఆమె అనుభవజ్ఞులైన సాంకేతిక రచయిత్రి, వివిధ సాంకేతిక పరిజ్ఞానాలలో తాజా పరిణామాలను అన్వేషించడం మరియు వివరించడం పట్ల అభిరుచి ఉంది. ఆమె వివిధ మ్యాగజైన్‌లు మరియు బ్లాగ్‌లకు రెగ్యులర్ కంట్రిబ్యూటర్, మరియు ఇప్పుడు ప్రముఖ ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్‌లలో ఒకదానిలో ఫీచర్ చేసే అవకాశాన్ని పొందింది.

ప్రస్తుతం రాయ్‌పూర్‌లోని ప్రఖ్యాత మార్కెట్ రీసెర్చ్ సంస్థలో సీనియర్ కంటెంట్ రైటర్‌గా పనిచేస్తున్న ఆమె IoT, ఏరోస్పేస్ ఇండస్ట్రీ, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండస్ట్రీ మరియు మరెన్నో విఘాతం కలిగించే సాంకేతికతలతో సహా నిర్దిష్ట రంగాలలో తన సముచిత స్థానాన్ని ఏర్పరుచుకుంది. ఆమె ఇప్పుడు తెలివైన మరియు ఆకర్షణీయమైన కంటెంట్‌ను సృష్టిస్తోంది, ఇది పాఠకులకు తన నైపుణ్యం ఉన్న రంగాల్లోని తాజా ట్రెండ్‌లు మరియు డెవలప్‌మెంట్‌లతో తాజాగా ఉండటానికి సహాయపడుతుంది.




## ఈ సినిమాలో డాక్టర్ అరుణ్ డాక్టర్ పాత్రలో నటించారు




డాక్టర్ అరుణ్ పట్నాయక్, డైరెక్టర్ అమిటీ యూనివర్శిటీ రాయ్‌పూర్ ‘కిరణ్’ చిత్రంలో నటించారు. ఇది అతని మొదటి చిత్రం. ఈ చిత్రం ఇప్పటివరకు 14 అంతర్జాతీయ అవార్డులను గెలుచుకుంది, మరియు ప్రపంచ చలన చిత్రోత్సవ అవార్డుల కార్యక్రమానికి ఎంపికైంది. చత్తీస్ గఢ్ భాషలో ట్రాన్స్ జెండర్లు ఈ సినిమాకు ఆధారం. ఇందులో డాక్టర్ అరుణ్ ఒక డాక్టర్ పాత్రలో నటించారు.

**IoT Now గురించి మరింత -**

IoT Now అనేది ఒక ప్రముఖ గ్లోబల్ ఆన్‌లైన్ వార్తా మూలం మరియు అనుభవజ్ఞులైన రచయితలచే రూపొందించబడిన నిపుణుల అభిప్రాయాలు, నివేదికలు మరియు వైట్‌పేపర్‌లను ప్రచురించే పరిశ్రమ వర్టికల్స్‌లో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మరియు m2m కమ్యూనికేషన్‌లను కవర్ చేసే పత్రిక.



*- రచన, చందనా పట్నాయక్, రాయ్‌పూర్*

# సౌభ్రాతృత్వ పుట — ఇతర రాష్ట్రాలు

## ఖరగపూర్ లో ఉగాది వేడుకలు




శిష్ట కరణ అసోసియేషన్ మహిళా సదస్యులు ఖరగపూర్ లో గల లక్ష్మి గణపతి ఆలయం లో ఉగాది వేడుకలు వర్షంకురచిన సంకల్పం తో నిరాడంబరంగా జరుపుకున్నారు. మహిళలు పసుపు కుంకుమ ఫలదానములు ఇచ్చి పుచ్చుకున్నారు. శ్రీమతి అనురాధ ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. ఈ వేడుక లో పాల్గొన్న సభ్యులు - శ్రీమతి డి. అనురాధ, ఆర్. వీణవాణి, కె. పద్మజ, కె. కృష్ణకుమారి, కె. నవనీత, ఎన్. గాయత్రీ, ఎన్. అరుణ, డి. సాయిలక్ష్మి, యూ. మౌసమి.



## జంషెడ్ పూర్ లో ఉగాది కార్యక్రమం

పట్నాయక్ మహిళా సమాజ్ గ్రూప్ జంషెడ్‌పూర్ మహిళలు పసుపు-కుంకం ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమము తెలుగు నూతన సంవత్సరం 22-03-23 ఉగాది రోజున రామమందిరంలో జరిగింది.





## భువనేశ్వర్‌లో ఉగాది వేడుకలు

ఒడిశాలో భువనేశ్వర్ లోని ఒడిశా శిష్టకరణ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ రఘుపాత్రుని భీమారావు నివాసంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి.

సంఘంలోని శ్రీ ఆర్ఎమ్ఆర్ పట్నాయక్ కుటుంబానికి చెందిన అతి సీనియర్ సిటిజెన్ దంపతులకు సన్మానం చేయడంతో ఇది ప్రారంభమైంది, ఆ తర్వాత గౌరవ కార్యదర్శి శ్రీ జెసి పట్నాయక్, ఎస్‌కెఎ, ఒడిశా పంచాంగ శ్రవణం చేశారు. కొంతమంది ప్రముఖులను మరియు వృద్ధ దంపతులను అధ్యక్షులవారు సత్కరించారు. ఈ కార్యక్రమానికి పూరి, పిప్పిలి, ఖుర్దా, విశాఖపట్నం, గుణుపూర్, తిరిపతి, బళ్లారి, భువనేశ్వర్ సంఘ సభ్యులు హాజరయ్యారు.











# సౌభ్రాతృత్వ పుట — ఇతర రాష్ట్రాలు

## ఖరగ్ పూర్ స్టేషన్ లో వీడ్కోలు



విజయనగరంలో స్థిరపడేందుకు వెళ్తున్న శ్రీ కొట్టాకి జనార్ధన్ రావు, ఆయన కుటుంబ సభ్యులకు వీడ్కోలు పలికేందుకు ఖరగ్ పూర్ శిష్టకరణ అసోసియేషన్ సభ్యులు 28.03.2023 సాయంత్రం ఖరగ్ పూర్ రైల్వే స్టేషన్ లో హాజరయ్యారు.





## తెలుగు వెలుగు చెన్నై ఉగాది పురస్కారం

పార్వతీపురానికి చెందిన ప్రముఖ కథారచయిత శ్రీ బెహర ఉమామహేశ్వరరావు తెలుగు వెలుగు, చెన్నై సంస్థ నుండి ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు.



### ఉగాది పురస్కారాల ప్రదానం

**విల్లివాక్కం, న్యూస్‌టుడే:** తెలుగు వెలుగు సంక్షేమ సంఘం తరఫున ఆదివారం ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. చెన్నై పెరంబూరులోని డీఆర్‌బీసీ మహోన్నత పాఠశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సంఘ అధ్యక్షుడు అల్లింగం రాజశేఖర్ నేతృత్వం వహించారు. విశిష్ట అతిథులుగా వాసవి బిల్డర్స్ అధినేత పసుమర్తి బద్రీనాథ్, జననీ ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య, పారిశ్రామికవేత్త మహేశ్వరరెడ్డి, రచయిత బొందల నాగేశ్వరరావు పాల్గొన్నారు. తమిళనాడు, ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన బాల సాహితీవేత్తలు ఉమ్మడి విజయశేఖర్ రెడ్డి, చెన్నూరి సుదర్శన్, సంగనభట్ల చిన్న రామకృష్ణయ్య, బెహరా ఉమామహేశ్వరరావు, కృష్ణస్వామి రాజు, డాక్టర్ దార్ల బుజ్జిబాబు (చిలకలూరిపేట), డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ (నెల్లూరు) బాల సాహితీ రత్న అవార్డులు అందజేశారు. తెలుగు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను సత్కరించారు. ప్రముఖ రంగస్థల నటుడు గంగపట్ల తిరుపతి బ్రహ్మర్షి విశ్వామిత్ర నాటిక, చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అవార్డు గ్రహీతలు



సాక్షి

### ఘనంగా ఉగాది పురస్కారాల ప్రదానం

అవార్డు గ్రహీతలతో అల్లింగం రాజశేఖర్, పసుమర్తి బద్రినాథ్





## బెంగళూరులో ఉగాది మిలన్

సుదీర్ఘ విరామం, కరోనా కాలం తర్వాత ఉగాది మిలన్ కోసం బెంగళూరు నగరానికి చెందిన శిష్టకరణ సభ్యులు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. ఇది నూతన సంవత్సరానికి అద్భుత ప్రారంభంగా, డాక్టర్ చౌదరి ప్రసాద్ నివాసంలో చిరస్మరణీయ కలయిక. సుమారు 12 కుటుంబాలు, 30 మంది హాజరయ్యారు. ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.















# సౌభ్రాతృత్వ పుట – ఏ ఐ పి ఎస్ కే ఏ

## AIPSKA శిష్ట సింగర్‌లను ప్రోత్సహిస్తుంది

మా కమ్యూనిటీ గాయకుల కోసం AIPSKA వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ వాడాడ ఉమా మహేశ్వరరావు 16 మార్చి 2023 గురువారం నాడు Whatsapp కార్యాచరణను ప్రారంభించారు. 'సింగర్ ఆఫ్ ది మంత్' ఎంపిక చేయబడుతుంది. ప్రతి గురువారం, గాయకులు తమ లైవ్ పాటల రికార్డింగ్‌లను వాట్సాప్ ద్వారా AIPSKA యొక్క సాహిత్య వేదిక గ్రూప్ & వనితా వేదిక గ్రూప్‌లో పంచుకోవాలని అభ్యర్థించారు. రోజు ముగిసే సమయానికి పాల్గొనేవారి పేరు, స్థలం మరియు ఫోటోలు సంకలనం చేయబడతాయి మరియు భాగస్వామ్యం చేయబడతాయి. వాయిస్ రికార్డింగ్‌లు వినోదించబడవు; వీడియో రికార్డింగ్ మాత్రమే ఆమోదించబడుతుంది.

AIPSKA రూపొందించిన ఈ ప్రోత్సాహకరమైన ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించుకోవడానికి గానం పట్ల ఆసక్తి ఉన్న మా కమ్యూనిటీ సభ్యులందరికీ 'లేఖ' షేర్ చేస్తుంది.
















# సౌందర్యమస్తు




# వ్యవస్థాపక సీమ




**అయ్యప్ప డిజైన్స్ & ఇంటీరియర్స్**

ఫాల్స్ సీలింగ్, వార్డ్ రోబ్ లు, పెయింటింగ్, వాల్ పేపర్ లు, బ్లైండ్ లు, ఫ్లోరింగ్ మొదలైన వాటి కొరకు సర్వీస్ ప్రొవైడర్.




**జేఎంజే సీసీటీవీ సర్వీసెస్**

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లిలో, సీసీటీవీ తదితర సేవలను రోహిత్ అందిస్తున్నారు.

దయచేసి 7660914312 ని సంప్రదించండి.

# కలం స్నేహితులు

## డా. జి. మాలతీ సాహిత్య గౌరవాలు






కళాశాల, విశాఖపట్నం.
3. డా. డి. వి. రామకృష్ణ
4. డా. మంజులూరి కృష్ణకుమారి
5. శ్రీ యస్. కె. బాబు, విజయనగరం.
6. పంపోతు నాగేశ్వరరావు, పరిశోధక విద్యార్థి, ఆంధ్ర విశ్వకళా పరిషత్, విశాఖపట్నం.

ఐదవ సమావేశం : సభా మందిరం - 1
తేది : 22-02-2023, సమయం : 12 - 1 : 30 p.m.
అంశం : ఆధునిక సాహిత్య భాషా విశేషాలు
1. ఆచార్య అయ్యగారి సీతారత్నం, ఆంధ్ర విశ్వకళా పరిషత్, విశాఖపట్నం.
2. డా. జి. మాలతి, సహాయ ఆచార్యులు, ఎల్.బి. కళాశాల, విశాఖపట్నం.
3. డా. శ్రీహరి సాహు, విశాఖపట్నం.
4. కోప్పు గోవిందరావు, పరిశోధక విద్యార్థి, ఆంధ్ర విశ్వకళా పరిషత్, విశాఖపట్నం.
5. మొండి స్వామి, పరిశోధక విద్యార్థి, ఆంధ్ర విశ్వకళా పరిషత్, విశాఖపట్నం.
6. ఎర్రంశెట్టి గంగారావు, పరిశోధక విద్యార్థి, ఆంధ్ర విశ్వకళా పరిషత్, విశాఖపట్నం.

ఆరవ సమావేశం : సభా మందిరం - 1
: 22-02-2023, సమయం : 2 : 30 - 3 : 30 p.m.
అంశం : తెలుగు భాషా బోధన - శాస్త్రీయ దృక్పథం





*పౌర గ్రంథాలయం లో ముగ్గురు సూర్యులు తో తెలుగు నిధి విద్యా గంధం నావలో జిగేల్మన్న జెర్రా... అమృత పలుకుల రాగాల ఉయ్యాల లో సిమ్మన్న స్నేహ సంద్రం లో సూర్యుని విశ్లేషణ... డా. జి. మాలతి.*

*మాతృ భాషా దినోత్సవం సందర్భంగా... విశాఖ... తెలుగు... సాహిత్య ఆకాశం... తరుపున, తెలుగు బిడ్డలు ఏకమైన వేళ... నవ సాహితీ వ్యవస్థాపకులు S. V సూర్య ప్రకాష్ గారి కి విశాఖ సాహితీ వేత్తలు ఆప్యాయత వీడ్కోలు.*

## చిత్ర కవితలు



ఈ కార్యక్రం శ్రీ గౌరీప్రసాద్ కరకవలస వారి పర్యవేక్షణ లో జరిగింది.

1) అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) చిత్రం.

2) చూపుడు వేలిపై సిరా గుర్తు - ఓటు హక్కు.



## సాహిత్య ప్రక్రియల్లో రచయిత్రులు



సహృదయ సాహితీ సంస్థ నిర్వహణలో ప్రిజం డిగ్రీ & పీ జీ కళాశాల లో సాహిత్యంలో మహిళలు, వివిధ సాహిత్య ప్రక్రియల్లో రచయిత్రులు అనే అంశంపై లఘు ప్రసంగాలు నిర్వహించబడ్డాయి. సహృద యి సాహితీ సంస్థ అధ్యక్షులు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ అద్యక్షతన జరిగిన ఈ సమావేశం లో బాలసాహిత్యం పై బాలబాట సంపాదకురాలు శ్రీమతి కే ఎస్వీ రమణమ్మ , హిందీ సాహిత్యం / అనువాద సాహిత్యం పై ఉపాధ్యాయిని శ్రీమతి చిట్టెళ్ళ నిర్మలా దేవి ప్రసంగించారు. రచయితలు, ప్రిజమ్ కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలు - మహరాణులు కవితా సంకలనం

ప్రముఖ పత్రిక తపస్వీ మనోహరం సంస్థవారినుండి మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు - మహరాణులు అనే శీర్షికతో అందరూ రచయిత్రులు, కవయిత్రులు రాసిన కవితలు, రచనలతో ఒక చక్కని సంకలనాన్ని ప్రచురించారు. ఈ సంకలనంలో మన శిష్టకరణ కవయిత్రులు ముగ్గురు రాసిన చక్కనికవితలు ప్రచురించారు. వారు శ్రీమతి కుప్పిలి ప్రశాంతికుమారి, శ్రీమతి జే విజయకుమారి మరియు శ్రీమతి కె విజయలక్ష్మి

వీరికి మా హృదయపూర్వక అభినందనలు. ఈ ముగ్గురు కవయిత్రులను చూసి మిగిలినవారు కూడా స్ఫూర్తిపొందాలని కోరుకుంటున్నాను. తపస్వీ మనోహరం పత్రికవారికి ధన్యవాదాలు.

ప్రోత్సాహం ఉన్నపుడే మన శిష్టకరణకవులు తమకవితలను వివిధ పత్రికలకు పంపితే ప్రచురణకాబడి మంచి పేరు సంపాదించుకోగలుగుతారు. ఆల్ ద బెస్టు. అన్నట్టు ఈ కవితా సంకలనం బుక్ కావాలంటే రూ 200/- వారికి పంపి తెప్పించుకోవచ్చును.



# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | రమ్య |
| ఇంటిపేరు | ఏలూరి |
| తండ్రి పేరు | అరుణ్ కుమార్ వై. |
| గోత్రం | వశిష్ఠ ధనుర్ధి |
| పుట్టిన తేది | 28-Jun-1993 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5' 1" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ప్రభుత్వ శాఖ |
| పనిచేసే స్థలం | USA |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | USA సంబంధాలు మాత్రమే |

| | |
|---|---|
| పేరు | సాహితి |
| ఇంటిపేరు | ఉద్ధవుల |
| తండ్రి పేరు | యు.శ్రీధర్ |
| గోత్రం | గౌతమస |
| పుట్టిన తేది | 21-Feb-1996 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | డిగ్రీ పైన, ఉద్యోగి, పాన్ ఇండియా. |

| | |
|---|---|
| పేరు | భార్గవి |
| ఇంటిపేరు | దీప్తిమహంతి |
| తండ్రి పేరు | డి.త్రినాథ్ |
| గోత్రం | నాగంగిరస |
| పుట్టిన తేది | 10-Oct-1997 |
| నక్షత్రం | ఉత్తరాషాడ |
| ఎత్తు | 5' 2" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి జిఫో ఆర్ ఎస్ డి సొల్యూషన్ చెన్నై |
| పనిచేసే స్థలం | చెన్నై |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | చెన్నైలో ఏదైనా సాఫ్ట్వేర్ లేదా ఉద్యోగం |



| | |
|---|---|
| పేరు | రాజేష్ |
| ఇంటిపేరు | ములగ |
| తండ్రి పేరు | |
| గోత్రం | హరితశ |
| పుట్టిన తేది | 28-Apr-1986 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | హరికృష్ణపట్నాయక్ |
| ఇంటిపేరు | డప్పిరు |
| తండ్రి పేరు | బి.జ్ఞానేశ్వరరావు పట్నాయక్ |
| గోత్రం | కాస్యప |
| పుట్టిన తేది | 10-Dec-1987 |
| నక్షత్రం | ఆశ్లేష |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి బైట్ ఎడ్జ్ ఇండ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఏదైనా డిగ్రీ, పాన్-ఇండియా, సాంప్రదాయ |

| | |
|---|---|
| పేరు | వినోద్ కుమార్ |
| ఇంటిపేరు | అరసాడ |
| తండ్రి పేరు | ఎ.మురళీధర్ రావు |
| గోత్రం | మౌద్గల్య |
| పుట్టిన తేది | 7-Jun-1990 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5'10" |
| రంగు | తెలుపు |
| వృత్తి | వ్యాపారం పాల్టీ |
| పనిచేసే స్థలం | బొబ్బిలి |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | ఇంటర్ పైన, వైజాగ్, శ్రీకాకుళం, విజయనగరం |

| | |
|---|---|
| పేరు | రవి కుమార్ |
| ఇంటిపేరు | మహాపురం |
| తండ్రి పేరు | ఎం.సీతారామ్ మూర్తి |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 14-Feb-1989 |
| నక్షత్రం | పూర్వాషాడ |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి షిప్ యార్డ్ - కాంట్రాక్ట్ |
| పనిచేసే స్థలం | విజాగ్ |
| విద్యార్హత | BA |
| ప్రాధాన్యత | స్నేహమయ కుటుంబం, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | వెంకట శ్యామ్ కుమార్ |
| ఇంటిపేరు | వంతరామ్ |
| తండ్రి పేరు | వి.శాంతిశ్వేశ్వర |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 8-Feb-1992 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 6' |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి టిసిఎస్, హైదరాబాద్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఏదైనా బి. టెక్, తెలుపు, పాన్-ఇండియా |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# ప్రతిభాస్థలి

## శ్రీమతి వాణి ఆదివిష్ణు గారి వీణా ప్రతిభ

వీణపై అభ్యాసంతో మక్కువ పెంచుకుంటున్న మచిలీపట్నానికి చెందిన శ్రీమతి వాణి ఆదివిష్ణు సంగీత ప్రయాణాన్ని"లేఖ" పంచుకుంటుంది. ఆమె గురించి ఈనాడు అక్టోబర్ 18, 2022న ఒక కథనాన్ని


ఐదేళ్లగా సాధన: వాణీ ఆదివిష్ణు

సంగీతం నేర్చుకోవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నాను. అందులో వీణావాదం అంటే చాలా ఇష్టం. ప్రస్తుతం నేను గృహిణిగానే ఉన్నా కాస్త సమయం దొరకడంతో కుటుంబ సభ్యుల సహకారంతో గత ఐదేళ్లుగా వీణావాదం నేర్చుకుంటున్నాను. వర్ణాలు పూర్తిచేశాను. ప్రస్తుతం కీర్తనలు, కృతులు సాధన చేస్తున్నాం. ఇలా సంగీత సాధన చేస్తూనే గురువు ఇచ్చే ప్రోత్సాహంతో తోటివారితో కలిసి అనేక ప్రదర్శనలు ఇచ్చాం. సంగీత సాధన ద్వారా సునిశిత పరిశీలన, విలువలు, క్రమశిక్షణ అలవడుతుంది. నేర్చుకోవాలన్న తపన ఉంటే వయసు అనేది అడ్డంకే కాదు. సంగీతంలో సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాను.


• మచిలీపట్నం • పెడన

సంగీత సాధన..

అతివల ప్రదర్శన

ప్రచురించింది. గృహిణిగా ఇంటి బాధ్యతలు నిర్వహిస్తూనే శిక్షణ తీసుకుని పలు చోట్ల ప్రదర్శనలు ఇస్తూ తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. మచిలీపట్నంలోని ఎందరో మహిళలకు, ముఖ్యంగా వీణలో ఆమె రోల్ మోడల్. వారి అభ్యాసాలు, ప్రదర్శనలు మరియు ఇతర అంశాలపై ప్రత్యేక కథనం అందించబడుతుంది. ఆమె మాట్లాడుతూ, "నాకు సంగీతం, ముఖ్యంగా వీణ నేర్చుకోవాలని ఎప్పటి నుంచో ఉంది. నా కుటుంబ సపోర్ట్‌తో వర్ణాలను పూర్తి చేశాను. ప్రస్తుతం నేను కీర్తనలు మరియు కృతులు సాధన


గురువారం, 19 మార్చి 2020. కృష్ణా

రంజింపజేసిన వీణా వాదన సంగీత కచేరి

మచిలీపట్నం(కల్చరల్), మార్చి 18: స్థానిక బుట్టాయిపేట చిట్టి పిళ్లారయ్య స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పంచమ వార్షిక మహోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం నిర్వహించిన వీణా వాదన సంగీత కచేరి శ్రోతలను రంజింప చేసింది. మొదలి చంద్రశేఖర్ శిష్య బృందం పలు కీర్తనలను వీణలపై వినిపించారు. ఉదయం విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ ఘనపాటి ఆధ్వర్యంలో శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి శ్రీ సూక్త, దుర్గా సూక్తములతో సుగంధ ద్రవ్యాలు, హరిద్రా కుంకుమలతో స్నపన. చండీ హోమం, సువాసిని పూజ, పూర్ణాహుతి నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చేస్తున్నాను. ఇలా సంగీతాన్ని అభ్యసిస్తూ, గురువుగారి ప్రోత్సాహంతో మా తోటివారితో కలిసి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చాను. సంగీత సాధన ద్వారా సున్నితత్వం, విలువలు, క్రమశిక్షణ అలవడతాయి. నేర్చుకోవాలనే తపన ఉంటే వయసు అడ్డంకి కాదు. నేను సంగీతంలో సర్టిఫికేట్ కోర్సు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాను.

మార్చి, 2020న మచిలీపట్నంలోని బుట్టాయిపేట చిట్టి పిల్లరయ్య స్వామి ఆలయంలో జరిగిన పంచమ వార్షిక మహోత్సవంలో భాగంగా వీణా వాదన సంగీత కచేరీ ప్రేక్షకులను అలరించింది. చంద్రశేఖర్ శిష్య బృందం వీణలపై అనేక కీర్తనలు వాయించారు. ఆ రోజు ఉదయం విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ ఘనపరి ఆధ్వర్యంలో శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి శ్రీ సూక్తం, దుర్గాసూక్తం, సుగంధ ద్రవ్యాలు, హరిద్రా కుంకుమలతో అభిషేకం జరిగింది. చండీ హోమం, సువాసిని పూజ, పూర్ణాహుతి కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇదంతా ఈనాడులో ప్రచురితమైంది.

**ఆమె గురించి:** శ్రీమతి వాణి ఆదివిష్ణు, మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుండి M.Sc. (భౌతికశాస్త్రం) మరియు B.Ed. చేసి, డా. వెంకట శేషు కుమార్‌తో వివాహం మచిలీపట్నంలో జరిగింది, దీనిని బందరు అని కూడా పిలుస్తారు. ఆయన వృత్తి రీత్యా వైద్యుడు మరియు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్నారు. పిల్లలు పుట్టకముందు ఆమె లెక్చరర్‌గా పనిచేశారు. వారి కుమార్తె హైదరాబాద్‌లోని TCSలో డేటా ఇంజనీర్‌గా పని చేస్తున్నారు మరియు వారి కుమారుడు తన MBBS పూర్తి చేసి పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో చేరబోతున్నాడు. శ్రీమతి వాణి శ్రీ ఖండవలి సత్యనారాయణ మరియు శ్రీమతి విజయ లక్ష్మీ సరస్వతి. దంపతుల కుమార్తె. ఆమె స్వర్గీయ శ్రీ ఆదివిష్ణు శేషగిరిరావు మరియు స్వర్గీయ శ్రీమతి శ్యామలాంబ గారి కోడలు.

**ఆమె ప్రయాణం:** ఆమె చిన్నతనంలో ఆమె పాఠ్యేతర కార్యకలాపాలలో భాగంగా, ఆమె కర్ణాటక సంగీత తరగతుల్లో చేరింది. క్రమంగా, సంవత్సరాలు గడిచేకొద్దీ ఆమె ఉత్సుకత పెరిగింది. తరువాత, ఆమె వాయిద్య (వీణ) తరగతులతో పాటు చదువు మరియు సంగీతం కూడా చేసారు. ఆమె మాధ్యమిక విద్య సమయంలో, ఆమె దివంగత డాక్టర్ శాంత గోపాలన్ మార్గదర్శకత్వంలో నేర్చుకున్నారు. ఆమె 7-8 సంవత్సరాలు స్థిరంగా కొనసాగింది మరియు దాని పట్ల లోతైన అభిరుచిని పెంచుకున్నారు, కానీ దురదృష్టవశాత్తు దానిని మరింత కొనసాగించ లేకపోయారు. ఆమె మాస్టర్స్ డిగ్రీ మరియు B.Ed పూర్తి చేసి, వివిధ కళాశాలల్లో లెక్చరర్‌గా పనిచేశారు. ఆమె తన జీవితంలో ఏదో తప్పిపోయిందని గ్రహించినప్పుడు, నెరవేరని తన పూర్వ ఆకాంక్షలపై పని చేయడం ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. తన ప్రాంతం చుట్టుపక్కల ఉన్న కొందరు గృహిణులు వారి మధ్య వయస్సులో కూడా సంగీతం నేర్చుకుంటున్నారని ఆమెకు తెలిసింది మరియు వీణ తన జీవితానికి విలువను జోడించగలదని ఆమె గుర్తించారు. చివరగా, 25 సంవత్సరాల విరామం తర్వాత, ఆమె మచిలీపట్నంలోని కేంద్రీయ విద్యాలయంలో ప్రసిద్ధ సంగీత ఉపాధ్యాయునిగా ఉన్న గురూజీ మొదలి చంద్రశేఖర్ మార్గదర్శకత్వంలో వీణ నేర్చుకోవడం ప్రారంభించారు.

# ఆరోగ్యమస్తు

## మూత్రపిండాలకు ముందస్తు జాగ్రత్తలు మేలు - డా. సురేష్ కుప్పిలి

వైద్యంలో ఎన్నో అత్యాధునిక పద్ధతులు వచ్చినప్పటికీ ఆందోళన కలిగించే దీర్ఘకాల వ్యాధుల్లో ఈ కిడ్నీ వ్యాధి ఒకటిగా ఉండి ప్రపంచవ్యాప్తంగా వేధిస్తుంది. మానవ శరీరంలో అతి ముఖ్యమైనవి మూత్రపిండాలు. రక్తంలోని మలి నాలను ఇతర ప్రమాదకర పదార్థాలను శుద్ధిచేసి బయటికి పంపే ప్రక్రియ చేస్తుంది, ఈ మూత్రపిండములు.దాని పనితీరు ఆధారంగా మిగతా శరీర భాగాలు సమతుల్యం చెంది సమర్థంగా పనిచేసి మనకు రక్షణ కల్పిస్తాయి. ప్రతి ఏటా కిడ్నీ బాధితుల సంఖ్య పెరుగుతుంది. ప్రతి పది మందిలో ఒకరు కిడ్నీ వ్యాధి ఉంది .దీనిని సైలెంట్ కిల్లర్ గా అనగా నిశ్శబ్ద శత్రువుగా వర్ణిస్తారు. దీనికి కారణాలు ఏమనగా - జీవన విధానంలో మార్పులు, అధిక రక్తపోటు, మధుమేహము, ఇతర వ్యాధులు, అధిక బరువు, మూత్రకోశ వ్యాధులు, అనువంశిక మూత్రపిండ వ్యాధులు, మాదక ద్రవ్యాలు, విష పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వలన, మలేరియా మరియు నొప్పిని తగ్గించే మందులు ఎక్కువగా వాడటం. దీని లక్షణాలు ఏమనగా - 90 శాతం వరకు ఏ వ్యాధి లక్షణాలు కనిపించవు, రక్తహీనత , మతిమరుపు, కిడ్నీల చుట్టుపక్కల నొప్పి, మూత్ర నాళం లో వచ్చే ఇన్ఫెక్షన్స్ ,మూత్రపిండాల్లో ఉండే రాళ్లు, చర్మం పెళుసుగా మారి దురదగా మంటగా ఉండడం, ముఖము ,మోకాళ్ళు, కీళ్ళు కళ్ళు ,పాదాలు, చీలమండలు, ఉబ్బడము, శ్వాసక్రియలో హెచ్చుతగ్గులు ,ఆకలి లేకపోవడం, కండరాల తిమ్మిరి, ఏకాగ్రత లేకపోవడం నిద్ర రాకపోవడం, రావలసినంత మూత్రం రాకపోవడం ,తరచూ మూత్రం రావడం, మూత్రంలో మంట, నొప్పి.

ఈ మూత్రపిండాల యొక్క ముఖ్యమైన విధులు ఏమనగా - రక్తములోని మలినాలను ప్రమాదకర పదార్థాలను శుద్ధిచేసి బయటకు పంపే శరీరావయవములలో కిడ్నీలు ప్రాముఖ్యత కలిగినవి.మన శరీరంలో ఏర్పడే సోడియం పొటాషియం మొదలగు వాటిని సమతుల్యం చేస్తుంది. మన శరీరం కు ఎంత నీరు అవసరము అంతే ఉంచి మిగిలిన వాటిని బయటకు పంపిస్తుంది. రక్తమును ఏర్పరచడానికి కావలసిన రీతిలో ఎరీత్రో పయోటిన్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. విటమిన్-డి కిడ్నీల ద్వారా ఏర్పడుతుంది. జాగ్రత్తలు ఏమనగా, ఇంతటి ప్రాముఖ్యత కలిగిన కిడ్నీలను జాగ్రత్తగా కాపాడుకోవాలి. మంచి నీళ్ళు దారాళంగా తెసుకోవాలి. రోజుకు 12 నుండి 15 గ్లాసుల వరకు తీసుకోవాలి లేదా రెండు లేదా మూడు లీటర్ల వరకు తీసుకోవాలి. ఎక్కువ అనగా కొబ్బరి నీరు, బత్తాయి రసం, నిమ్మరసం, మజ్జిక కూడా తీసుకోవాలి. నొప్పి నివారణ మందులు ఎక్కువగా వాడకూడదు. ముఖ్యంగా ఎక్కువ ద్రవపదార్థాలు తీసుకోవాలి. ధూమపానం మద్యపానం చేయకూడదు. గుండె, షుగర్ సమస్యలను, అధిక రక్తపోటును అదుపులో పెట్టుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో తాజా కాయగూరలు, పండ్లు, తృణధాన్యాలు ఉండాలి. అధిక శాతం చక్కెర గాని ఉప్పు గాని ఉన్న ఆహార పదార్థాలను తీసుకోకూడదు. అలాగే ఫాస్ట్ ఫుడ్స్ ను కూడా తీసుకోకూడదు. సమతుల ఆహారం తీసుకోవాలి.

ఈ కిడ్నీ వైఫల్యం మూడు దశల్లో ఉంటుంది. అవి ఏమనగా -

1) అక్యూట్ కిడ్నీ డిసీజ్, 2) అక్యూట్ అండ్ క్రానిక్ కిడ్నీ డిసీజ్, 3) క్రానిక్ కిడ్నీ డిసీజ్. వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా - రక్తంలోని క్రియాటినిన్, బ్లడ్ యూరియా పరీక్షలు ,జి ఆఫర్ పరీక్ష, అవసరమైతే బయాప్సీ పరీక్ష, ఎంఆర్ఐ మరియు సిటి స్కాన్ పరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్, మరియు కిడ్నీ ఫంక్షన్ టెస్ట్ లు. ముఖ్యంగా ప్రారంభంలో గుర్తించి సమతుల ఆహారం తీసుకుని వైద్యుల్ని సంప్రదిస్తే అన్ని కిడ్నీ వ్యాధులకు డయాలసిస్ చేయవలసిన అవసరం ఉండదు. ఆహారం మార్పు, జీవన శైలి మార్పు, కొన్ని మందులతో మూత్రపిండ వ్యాధి ని తగ్గించ వచ్చు తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే డయాలసిస్ ను చేస్తారు. ప్రపంచ మూత్రపిండ దినోత్సవం సందర్భంగా, డి పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా, విశాఖ జిల్లా కన్వీనర్ మరియు ప్రజా వైద్యులు డాక్టరు కుప్పిలి సురేష్ బాబు మూత్రపిండ వ్యాధుల పై అవగాహన కలిగించారు.



## రష్మి శశాంక్ నుండి ఆరోగ్య చిట్కాలు







కొన్ని పండ్ల యొక్క గ్లైసెమిక్ ఇండెక్స్ చూద్దాం.

**గ్లైసెమిక్ ఇండెక్స్ అంటే ఏమిటి?**

గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది ఒక ఆహారానికి కేటాయించిన 0 నుండి 100 వరకు ఉన్న సంఖ్య, స్వచ్ఛమైన గ్లూకోజ్ కి నిర్దేతుకంగా 100 విలువను ఇస్తారు. ఇది ఆ ఆహారాన్ని తిన్న రెండు గంటల తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయి సాపేక్ష పెరుగుదలను సూచిస్తుంది.

## శశి వదన నుండి యోగా నేర్చుకోండి






# భూగ్రహాన్ని కాపాడుదాం



శ్రీమతి సుమతి బలివాడ యూనివర్శిటీ ఆఫ్ హ్యూస్టన్ నుండి ఆర్కిటెక్చర్‌లో మాస్టర్స్ డిగ్రీని కలిగి ఉన్నారు మరియు పర్యావరణ పరిరక్షణపై చాలా ఆసక్తిని కలిగి ఉన్నారు. ఆమె 2005 నుండి టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో నివసిస్తోంది. ఆమె ఇద్దరు అబ్బాయిలకు తల్లి, 17 మరియు 14 ఏళ్లు, శ్రీ సురేష్ బలివాడకు భార్య, శ్రీ పక్కి ఈశ్వర సుకుమార్ విద్యాసాగర్ మరియు శ్రీమతి పక్కి రామ గార్ల పెద్ద కుమార్తె.

**సుస్థిరత వరంగా మన గ్రహానికి అతిపెద్ద బెదిరింపులు ఏమిటి?**

బ్రిటిష్ వార్తాపత్రిక, ది గార్డియన్ ప్రకారం, “అన్ని జీవులకు గాలి, నీరు మరియు పోషకాలను రీసైకిల్ చేసే చిత్తడి నేలలు, అడవులు, సవన్నాలు, ఈస్ట్యూరీలు, తీర ప్రాంత మత్స్య సంపద మరియు ఇతర ఆవాసాలు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయి. ఫలితంగా, ఒక జాతి ఇప్పుడు గ్రహం మీద ఉన్న ఇతర 10 మిలియన్లకు మరియు దానికే ప్రమాదంగా ఉంది. ఆ ఒక జాతి ఏమిటో ఎవరైనా ఊహించారా?

సుస్థిరత అనేది భవిష్యత్తులో మానవ కార్యకలాపాలను కొనసాగించగలదా లేదా వనరుల క్షీణత లేదా పర్యావరణం కలుషితం కాకుండా నిరోధించవచ్చా అనే దానితో సంబంధం కలిగి ఉంటుంది. మన ప్రస్తుత జీవనశైలి, మన దైనందిన జీవితంలో భాగమైన ఉత్పత్తులు మరియు మనం ఆధారపడిన ప్రక్రియలు, మన సహజ వనరులను వడకట్టి, క్షీణింపజేస్తున్నాయి, విష పదార్థాలను మన భూమి, నీరు మరియు గాలిలోకి చిమ్ముతున్నాయి మరియు గ్రీన్‌హౌస్ వాయువులను (GHGs) విడుదల చేస్తున్నాయి. ఘాతాంక రేటు. ఈ ప్రక్రియలు & ఎంపికలు సరిదిద్దబడి మరియు జోక్యం చేసుకోకపోతే, మనం ఒక జాతిగా మరియు ఒక గ్రహంగా చాలా అనిశ్చిత భవిష్యత్తులోకి వెళతాము.

**వాతావరణ మార్పు**: మన వాతావరణంలో మార్పులకు ప్రధాన కారణం $CO_2$, మీథేన్ మరియు ఇతర GHGలు చేరడం. వాతావరణంలోకి ప్రవేశించిన మొదటి 20 సంవత్సరాలలో, మీథేన్ కార్బన్ డయాక్సైడ్ కంటే 80 రెట్లు ఎక్కువ వేడెక్కడం ప్రభావాన్ని కలిగి ఉంటుంది. $CO_2$ యొక్క దీర్ఘకాలిక ప్రభావం ఉన్నప్పటికీ, మీథేన్ స్వల్పకాలిక వేడెక్కడానికి వేగాన్ని సెట్ చేస్తుంది. మానవ కార్యకలాపాల ద్వారా ఉత్పత్తి చేయబడిన మీథేన్ ప్రస్తుత ఘాతానికి కనీసం 25% కారణం. మండే ఇంధనాల ఉప ఉత్పత్తిగా, ఈ వాయువులు వాతావరణంలోకి విడుదలవుతాయి; ఇందులో రవాణా, చమురు మరియు గ్యాస్ వెలికితీత, అడవులను నాశనం చేయడం మరియు భూ వినియోగంలో మార్పులు ఉన్నాయి. మనం ప్రస్తుతం చూస్తున్న పరిణామాలలో వేడి తరంగాలు, కరువులు, వరదలు, తుఫానులు, ఆహార దిగుబడి తగ్గడం మరియు సముద్ర మట్టాలు పెరగడం వంటివి ఉన్నాయి.

**అటవీ నిర్మూలన**: అటవీ నిర్మూలన అనేది ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న సమస్య. చెట్లు గ్లోబల్ వార్మింగ్ యొక్క సహజ పోరాట యోధులు- అవి $CO_2$ని నిల్వ చేస్తాయి, ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి, జీవవైవిధ్యంలో సహాయపడతాయి మరియు అనేక రకాల వృక్షజాలం మరియు జంతుజాలాన్ని కాపాడతాయి, భూగర్భ జలాలను సహజంగా గాలిలోకి విడుదల చేయడంలో మరియు నేలను రక్షించడంలో సహాయపడతాయి. గ్రహం యొక్క మొత్తం వాతావరణాన్ని నిర్వహించడానికి ఉష్ణమండల వర్షారణ్యాలు కీలకమైనవి. బ్రెజిల్‌లోని వర్షారణ్యాలలో మనం చూస్తున్న వేగవంతమైన నిర్మూలన, మారుతున్న గాలి, ఉష్ణోగ్రత మరియు తేమ నమూనాలు మరియు వన్యప్రాణుల స్థానభ్రంశం కారణంగా ప్రపంచ వాతావరణాన్ని ప్రభావితం చేస్తోంది.




*మోడల్-సిమ్యులేటెడ్ గ్లోబల్ టెంపరేచర్ అసాధారణతలు: లాస్ట్ హిమనదీయ గరిష్టం (21,000 సంవత్సరాల క్రితం), మధ్య-హోలోసీన్ (6,000 సంవత్సరాల క్రితం), మరియు RCP8.5 కింద 2071-2095 కొరకు ప్రొజెక్షన్*

***మనం ఏమి చేయగలం?*** ఒక చెట్టు, లేదా వంద నాటండి. భూమి మితిమీరిన వినియోగంపై మాట్లాడండి. మీ జాతీయ ఉద్యానవనాలకు మద్దతు ఇవ్వండి.



చిత్ర మూలం: https://www.worldwildlife.org/threats/deforestation-and-forest-degradation

**వనరుల క్షీణత:** భారతీయ పర్యావరణవేత్త వందనా శివ ఉల్లేఖించినట్లు. “భూమిలోని 80 శాతం వనరులను ఉపయోగించే 20 శాతం మంది ప్రజలు మాత్రమే జీవన విధానం, దానిలోని 80 శాతం మంది ప్రజలు తమ ఏకైక వనరులను పారద్రోలి, చివరికి భూగోళాన్ని నాశనం చేస్తారు” అధిక వినియోగం మరియు మన బాధ్యతారహితమైన జీవనశైలి గ్రహం యొక్క వనరులు అంతంతమాత్రంగా ఉన్నందున, ఎక్కువ వృధా, నిలబెట్టుకోలేము. వేట, చేపలు పట్టడం మరియు లాగింగ్ నుండి చమురు, గ్యాస్, బొగ్గు మరియు నీటి వెలికితీత వరకు, గ్రహం యొక్క వనరుల కోసం మానవత్వం యొక్క తృప్తి చెందని ఆకలి సహజ ప్రపంచంలోని పెద్ద భాగాలను నాశనం చేసింది. ఒక జనాభాకు లేదా ఒక జాతికి మిగిలిన వాటి నుండి వనరులను తీసివేయడానికి ఏది హక్కు ఇస్తుంది?

***మనం ఏమి చేయగలం?*** పనికిరానిది. మీ జీవనశైలిని చూడండి మరియు 'అవసరం' మరియు 'కోరిక' అంటే ఏమిటి. మీరు మీ జీవితాన్ని 'అవసరాల' కంటే ఎక్కువ 'కోరికలతో' చిందరవందర చేసినట్లు మీరు చూస్తారు. తక్కువ మాంసం తినండి. మీ మాంసాహారాన్ని వారానికి ఒక్కసారే పరిమితం చేయడాన్ని పరిగణించండి (ఇది గతంలో మాదిరిగానే).

**నీటి కొరత:** గ్లోబల్ కామన్స్‌లో నీరు భాగం-ఇది మనందరికీ చెందుతుంది. తన పుస్తకం ది ఫ్యూచర్‌లో, అల్ గోర్ ఇలా వివరించాడు, "మానవ నాగరికత యొక్క వేగవంతమైన వృద్ధి- ప్రజల సంఖ్య, సాంకేతికత యొక్క శక్తి మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ యొక్క పరిమాణం- కీలకమైన సహజ వనరుల సరఫరాకు సమీపించే పరిమితులతో ఢీకొంటోంది. మట్టి మరియు మంచినీటితో సహా బిలియన్ల జీవితాలు ఆధారపడి ఉంటాయి. మన ప్రాథమిక అవసరాలను తీర్చడంలో వాటి ప్రాముఖ్యత కారణంగా మట్టి మరియు మంచినీటిని ఇక్కడ వేరు చేస్తారు. మానవుడు, గ్రహం లేదా జంతు జీవితం యొక్క ప్రతి అంశానికి నీరు చాలా అవసరం. ప్రపంచవ్యాప్త త్రాగు నీటి నిల్వలు కేవలం ఒక శాతం మాత్రమే. కలుషిత నదుల కారణంగా ప్రతి ఐదుగురిలో ఒకరికి సురక్షితమైన తాగునీరు అందుబాటులో లేదు.

***నీవు ఏమి చేయగలవు?*** ఇళ్ళపై వర్షపు నీటి పరీవాహక వ్యవస్థలను నిర్మించడం మరియు కలుషితమైన నదులు మరియు సరస్సులను శుభ్రపరచడం వంటి నీటి సంరక్షణకు మరిన్ని ప్రయత్నాలు అవసరం. మీ నీటి వినియోగం గురించి చాలా తెలివిగా ఉండండి- మీ బిల్లులను గమనించండి మరియు ప్రతిరోజు/ప్రతి నెల కొన్ని లీటర్లు సేవ్ చేయండి. మీ మొక్కలకు నీరు పెట్టడానికి మీ నీటిని మళ్లీ ఉపయోగించుకోండి. పార్కింగ్, నీట్‌నెస్ మొదలైనవాటికి ఉపయోగించే మీ ఇంటి గట్టి కాంక్రీటు మరియు సిమెంటుతో కూడిన అవుట్‌డోర్ ప్రాంతాలన్నీ, ఇళ్ళ చుట్టూ బహిరంగ భూమిని వదిలివేయండి, తద్వారా నీరు మట్టిలోకి ప్రవేశిస్తుంది, మీరు అవసరమైతే పేవర్లను ఉపయోగించండి. మీరు స్పృహతో మరియు ఏదైనా చేయాలని నిర్ణయించుకుంటే, పరిష్కారాలు వస్తాయి.



చిత్ర మూలం: https://www.weforum.org/agenda/2022/09/solve-global-water-crisis/

*రాబోయే సంచికలో మరింత తెలుసుకోవడానికి ఎదురుచూస్తున్నాము!*



చిత్ర మూలం: https:// climate knowledgeportal.worldbank.org/overview



చిత్ర మూలం: https:// businessmiror.com.ph/2017/10/18/phls-natural-resources-near-brink-of-depletion/

# భువన కరణం

## స్వాతంత్ర్య యోధుడు కీ. శే. భారతీరావు సంస్మరణ



సంక్షేమ అధికారి ఇతరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య యోధుడు భారతీరావు మృతి

ఎలమంచిలి, నవంబర్ 1[న్యూస్‌టుడే]: దిమిలి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ డబ్బీరు భారతీరావు (81) గతనెల 27వ తేదీ రాత్రి మృతి చెందారు. ఈయనకు భార్య, ఎనిమిదిమంది కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో రైల్వే ఉద్యోగం చేస్తున్న భారతీరావు ఉద్యోగాన్ని విడిచిపెట్టి ఉద్యమంలో చేరారు. తరువాత కృషీకార్‌లోక్ పార్టీలో చేరారు. ప్రొఫెసర్ రంగా, గౌతు లచ్చన్న స్వర్గీయ రాజాజీ, వివిగిరి, చరణ్‌సింగ్‌లకు ఈయన అత్యంత సన్నిహితంగా మెలిగేవారు. దిమిలి గ్రామపంచాయతీకి 24సంవత్సరాలపాటు ఉప సర్పంచ్‌గా పనిచేశారు. గ్రామంలో నగ్నేస్వరస్వామి, విష్ణాలయాలకు ట్రస్టీగా ఉండేవారు. వీరి మృతికి సంతాప సూచకంగా 28న దిమిలి గ్రామంలో పాఠశాలలను మూసివేశారు.

యలమంచిలి మండలం దిమిలి గ్రామ వాస్తవ్యులు, శిష్టకరణ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులయిన కీ. శే. డబ్బీరు భారతీరావు గారి గురించి 2-11-1987 ఈనాడు దినపత్రికలో ప్రచురించబడిన వార్తచూసి ఆనాటి ఘనమైన రోజులు శిష్టకరణాల వైభవం గుర్తుకొస్తుంది. వారు దిమిలి గ్రామానికి 24 సంవత్సరాల సుదీర్ఘకాలం ఉపసర్పంచ్ గా ఎన్నికకాబడి సేవలందించారు. అలాగే రెండు దేవాలయాలకు ధర్మకర్తగా ఉండేవారు. వారు 27-10-1987 నాడు పరమపదించారు. వీరి మృతికి సంతాపసూచకంగా ఆ మరునాడు గ్రామంలోని పాఠశాలలను మూసివేశారు. వీరి నుంచి స్ఫూర్తిపొంది ప్రస్తుత శిష్టకరణాలు కూడా అటువంటి పేరు తెచ్చుకోవాలని కోరుచున్నాము.

## కీ.శే. వీణెం వీరన్న కు "లేఖ" సంస్మరణ

3-3-1794 న జన్మించి, అహర్నిశలు శ్రమించి కాటన్ దొరగారి అనుచరునిగా, తొలి తెలుగు ఇంజనీరుగా ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టి భూమిని సస్యశ్యామలంచేసి తరించిన మన శిష్టకరణ తేజం కీ.శే. వీణెం వీరన్న గారి జయంతి సందర్భంగా నివాళులర్పించుదాం.




## జ్ఞాపకార్థం ...




## మిస్ రేవతి - మిస్ గ్లోబల్ ఆసియా పసిఫిక్ 2023





గ్లోబల్ ఏషియన్ ఈవెంట్‌లో, డీప్ ఇంటర్వ్యూ సెషన్, ఇంట్రడక్షన్ రౌండ్, నేషనల్ కాస్ట్యూమ్ రౌండ్, స్పోర్ట్స్ వేర్ రౌండ్, ఈవినింగ్ గౌన్ వంటి రౌండ్‌లు జరిగాయి. ఫైనలిస్టులలో మొదటి ఐదుగురు ఎంపికయ్యారు.

ఆమె మాటలలో, మలేషియాకు బయలుదేరడం చాలా ఉత్సాహంగా ఉన్నా కొంత భయపడడం కూడా జరిగింది, ఎందుకంటే ఇది మొదటిసారి, ఆమె ఇంత పెద్ద బాధ్యతతో విదేశాలకు వెళ్లడం. భారతదేశపు నడికట్టును ధరించడం ఆమెకు అంతర్జాతీయ వేదికపై ప్రకాశించడానికి అవసరమైన అపారమైన విశ్వాసాన్ని మరియు ఉత్సుకతని ఇచ్చింది. ఆమె భారతదేశానికి టైటిల్‌ను తీసుకువచ్చినందుకు ఎంతో థ్రిల్ ఫీల్ అవుతూ, ఆమె తన కుటుంబం, స్నేహితులు మరియు అధ్యాపక బృందానికి వారి అశేష మద్దతు కు ధన్యవాదాలు తెలిపారు.







ఆమె దివంగత శ్రీ గోపాల్ రావు పట్నాయక్ మునిమనవరాలు; దివంగత శ్రీ నిత్యానంద్ పట్నాయక్ & శ్రీమతి అనురాధ (తల్లి వైపు); శ్రీమతి ప్రవమయీ & శ్రీ కిషోర్ మోహన్ మొహంతి (తండ్రి వైపు) మనవరాలు. KIIT & KISS ఫౌండర్, ప్రొ. అచ్యుత సమంత, ఈ ఘనత తెచ్చినందుకు తమ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థి మిస్ రేవతిని అభినందించారు.

# మన సంపదలు

## బౌద్ధమతం

విముక్తి పొందడానికి బౌద్ధం ఒక మార్గం. బుద్ధుడు మోక్షం పొందిన తరువాత, బుద్ధుని ద్వారా సాధకులకు విముక్తిని లక్ష్యంగా చేసుకోవడానికి మరొక ఉదాహరణ లభించింది. బుద్ధుని బోధనలు బౌద్ధమతముగా మారాయి. ఆత్మజ్ఞానాన్ని గ్రహించిన మాస్టర్స్ చేసిన పనిని చాలా మంది అనుచరులు అభ్యసిస్తారు మరియు కొంతమంది మాస్టర్స్ ప్రాపంచిక ప్రయోజనర్థమై జీవిస్తారు. బౌద్ధమతం ఆసియా అంతటా మరియు ప్రపంచం మొత్తంలో ప్రజాదరణ పొందింది. బుద్ధుని బోధనలు అలాంటివి. వాస్తవానికి శతాబ్దాలుగా బౌద్ధ మతాన్ని ఒక దేశం నుండి మరొక దేశానికి తీసుకువెళ్లినప్పుడు వివిధ శాఖలు వెలుగులోకి వచ్చాయి. ప్రాథమికంగా బౌద్ధమతం మూడు పద్ధతులను కలిగి ఉంది 1) థెరవాడ బౌద్ధమతం, 2) మహాయాన బౌద్ధమతం మరియు 3) వజ్రయాన బౌద్ధమతం.

థెరవాడ బౌద్ధమతం అనేది పురాతన రూపంలో ఉన్న అభ్యాసం మరియు ప్రధానంగా పాలీ కానన్ (శాస్త్రములు) అని పిలువబడే బుద్ధుని యొక్క ప్రత్యక్ష బోధనలపై ఆధారపడి ఉంటుంది. బౌద్ధమతం ప్రప్రథమ కాలంలో సేకరించబడిన పాలి కానన్ మౌఖిక మార్గాల ద్వారా పరంపర ద్వారా ప్రసారం చేయబడ్డాయి. అవి శాక్యముని (గౌతమ బుద్ధుని) జ్ఞానోదయం నుండి వెలువడిన ప్రత్యక్ష అంతర్దృష్టి. థెరవాడ బౌద్ధమతం కంబోడియా, లావోస్, థాయిలాండ్ వంటి తూర్పు ఆసియా దేశాలకు వ్యాపించింది. థెరవాడ బౌద్ధమతంలో గ్రంథాలను చదవడం మరియు ధ్యానం చేయడంను సాధనగా సూచించబడింది. విపాసన ధ్యానంకి మూలము థెరవాడ బౌద్ధమతం. పాళీ కానన్‌ను అర్థం చేసుకోవడానికి వినయ పిటిక, సుత్త పిటిక మరియు అభిధమ్మ పిటిక అనే తిపిటికాలను చదవాలి. పాళీ సంస్కృతం నుండి ఉద్భవించిన భాష.

మహాయాన బౌద్ధమతం పాలి కానన్‌తో పాటు మహాయాన సూత్రాలు అని పిలువబడే మరిన్ని గ్రంథాలను అనుసరిస్తుంది.మహాయాన బౌద్ధమతం సన్యాసి అభ్యాసకులకు మాత్రమే కాకుండా, సాధారణ సామాన్యులు కూడా ఒక సాధన మార్గంగా సృష్టించబడింది. లోటస్ సూత్రం, హృదయ సూత్రం, డైమండ్ సూత్రం వంటి అనేక సూత్రాలు అసలైన బౌద్ధ బోధనల వివరణలుగా వ్రాయబడ్డాయి. మహాయాన బౌద్ధమతం తూర్పు ఆసియా దేశాలైన చైనా, జపాన్‌లకు వ్యాపించడంతో, మహాయాన బౌద్ధమతం చాంగ్ బౌద్ధమతం, జెన్ బౌద్ధమతం మొదలైన విభిన్న రూపాలను తీసుకుంది. అవన్నీ ప్రధానంగా మహాయాన బోధనలు అనుసరిస్తాయి. బోధిధర్మ బౌద్ధమతాన్ని భారతదేశం నుండి చైనాకు తీసుకువెళ్లాడు. లోటస్ సూత్రం ముఖ్యమైన గ్రంథంగా పరిగణించబడుతుంది. బుద్ధుడు శాశ్వతమని, అందరి జీవులలోనూ ఉన్నాడని బోధిస్తుంది. బోధిసత్వాన్ని సాధించడం మానవుల నిజమైన ప్రయోజనం. బోధిసత్వాన్ని సాధించడానికి కరుణ మరియు నిస్వార్థ సేవ వంటి లక్షణాలను అభ్యాసకులలో కావలసిన లక్షణాలని గ్రంథం నిర్దేశిస్తుంది. ధ్యానం అనేది మహాయాన బౌద్ధమతంచే సూచించబడింది మరియు యోగాచరభూమి శాస్త్రం అనేక ధ్యాన పద్ధతులను వెల్లడిస్తుంది. మహాయాన బౌద్ధమతం, థెరవాడ్ బౌద్ధమతం సంప్రదాయవాదంల కాకుండా అనేక ఉపవర్గాలతో ఎక్కువగా అనుకరించబడినది.

వజ్రయాన బౌద్ధమతం ప్రధానంగా టిబెట్, భూటాన్ మరియు నేపాల్‌లో కనబడుతుంది మరియు ఇది ఒక రహస్య అభ్యాసం. భారతదేశానికి చెందిన బౌద్ధ గురువు పద్మసంభవ బౌద్ధమతాన్ని టిబెట్‌కు తీసుకెళ్లి వజ్రయాన బౌద్ధమతంగా స్థాపించాడు. పద్మసంభవను గురు రింపోచే అని కూడా అంటారు. వజ్రయానం అనేక తాంత్రిక పద్ధతులను ఉపయోగిస్తుంది. ముద్రలను ఉపయోగించడం, మండలాలను గమనించడం వంటి అభ్యాసాలు కలిగి ఉంది. అన్ని బౌద్ధమత శాఖలు వలె వజ్రయాన బౌద్ధమతం మంత్రాల పఠనాన్ని ఉపయోగిస్తుంది. చక్రాలు మరియు శ్వాస నియంత్రణపై దృష్టి సారించే తాంత్రిక పద్ధతులు కూడా ఉన్నాయి. తుమ్మో అనేది శ్వాస నియంత్రణ యొక్క నిర్దిష్ట అభ్యాసం, ఇది వెన్నెముక ద్వారా శక్తిని పెంచుతుంది. ఈ తాంత్రిక పద్ధతులు కుండలిని యోగాను పోలి ఉంటాయి, అయితే వివరాలు కుండలిని కంటే భిన్నంగా ఉంటాయి. ఆచరణలో నిర్మాణకాయ, శంభోగకాయ మరియు ధర్మ కాయ అనే మూడు శరీరాల భావన ఉంది. వీటిని ప్రతి జీవి ధ్యానం యొక్క వివిధ దశలలో అనుభవించగలడు. నిర్మణకాయ అనేది అందరికి కనపడే ప్రకృతమైన శరీరం, అది అందరికీ అనుభవంలోకి వస్తుంది. శంభోగకాయను అనుభవజ్ఞులైన ధ్యానులు ఆనందకరమైన సూక్ష్మ శరీరంగా అనుభవిస్తారు. ధర్మకాయ అనేది అసలైన వాస్తవికత, అది ఒక జ్ఞానోదయం కలిగిన జీవికి తెలుస్తుంది. దలైలామా వజ్రయాన అభ్యాసం చెందిన వారు.



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

---

## ఐక్యవేదిక వెబ్ సైట్ లో మన చరిత్ర

శిష్టకరణం ఐక్యవేదిక వెబ్ సైట్ లో మన కమ్యూనిటీ చరిత్రకు సంబంధించిన అనేక వనరులు ఉన్నాయని మీకు తెలుసా?
దయచేసి వెబ్ సైట్ లోని అవర్ హిస్టారికల్ ప్రొఫైల్ పేజీని సందర్శించండి.











# ఐక్యవేదిక విశేషాలు

## లేఖ బృందం

**ముఖ్య సంపాదకులు**



చంద్రబాబు జేవీ
80748 00939

**గౌరవ సంపాదకులు**



సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

**ముఖ్య ప్రచురణ కర్త**



వందన ఆదివిష్ణు
80560 18566

**ఉప ప్రచురణ కర్త**



దశమంతరావు శిల్ప

**స్థాపక ప్రచురణ కర్త**



నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533

**సహ సంపాదకులు**



రవి కరకవలస
96522 33372



నరసింహారావు మంత్రి
87127 15448



చంద్రమౌళి డబ్బీరు
70139 42649



అవిలాల శ్రీధర్
70757 35811



ఆర్తి పట్నాయక్
83191 11213

**కరెస్పాండెంట్లు**



నరేష్ దశిమంత్రి
96405 67625



మహేశ్వర్ నాగమంత్రి
98930 31580



శ్రీనివాస లుంబూరు
78694 79400



బాల గంగాధర్ మంత్రి
90467 86101



అనంత ప్రసాద్ డొంకాడ
99634 36716

## ఆన్‌లైన్ / సోషల్ మీడియా బృందం



భరత్ వికాస్
82976 71717



యజ్ఞ వివేక్
63018 56878



రాజేష్ అంపోలు
94764 82182

## ఇతర ఐక్యవేదిక సభ్యులు, శ్రేయోభిలాషులు



సురేష్ డబ్బీరు



శ్రవణ్ రాయగడ



శశాంక్ పట్నాయక్



సత్యారావు బలివాడ



గౌరీప్రసాద్ కరకవలస



"కవి" మూర్తి



నారాయణరావు మోటూరి

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టి భావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్థన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.